# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfasnj.org | March - April 2017 | http://www.telugujyothi.com






For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

54 Erie Ave, Rockaway, NJ 07866

# తెలుగు జ్యోతి

సంపుటి: 34 సంచిక: 2

**మార్చి – ఏప్రిల్** 2017



**Board of Trustees**
**April 2014 – March 2016**

**President**
***Guru Alampalli***
23 Harold Ave
Edison, NJ08820
(732) 277-8870
president@tfas.net

**Vice-President**
***Madhu Anna***
1105 New Dover Road
Edison., NJ 08820
(201) 647-5447
vicepresident@tfas.net

**Secretary**
***Sreedevi Jagarlamudi***
13 Julie Coart
Somerset, NJ 08873
(732) 470-7055
secretary@tfas.net

**Treasurer**
***Ranga Madisetty***
5 Woodbury Ct
Edison., NJ 08820
(973) 207-0132
treasurer@tfas.net

**Annual Events**
***Indira Vangala***
(908) 692-9346
events@tfas.net

**Youth Services**
***Renu Tadepalli***
(848) 248-7285
youth@tfas.net

**Membership Services**
***Satya Nemana***
79 Oak Creek Rd,
East Windsor, NJ 08520
(732) 762-7104
membership@tfas.net

**IT Services:**
***Srinivas Bharthavarapu***
(347) 668-9861
info@tfas.net

**Community Affairs:**
***V. Vidya Sagar Ammu***
(732) 539-2848
community@tfas.net

**Advisors**
Dr. Ramakrishna Seethala
Anand Paluri
Ram Kolluri

**Past Editor**
Dr. Murty Bhavaraj

**Founder Editor:**
Late Dr. Kidambi Raghunath



**Editor: Diwakar Peri**, Phone (732) 329-3464
Mail articles to: 29 Yorktown Road, Monmouth Jn. NJ 08852 or editor@telugujyothi.com

**Associate Editors: Radha Kasinadhuni** - Essays; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems; **Bhavaraju Bharati** – Youth & Community News; **Anantha Sudhaker Uppala** Production Support**; Madhu Rachakulla** Web,Content, Special Projects**; Sreedevi Jagarlamudi** and **Renu Tadepalli** representing TFAS Board of Trustees.


## మా మాట

తెలుగు జ్యోతి పాఠకులకు, తెలుగు కళా సమితి సభ్యులకు మా ఉగాది శుభాకాంక్షలు. ఈ సంచిక మీ చేతిలోకి వచ్చేనాటికి తెలుగురాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన "డ్రగ్స్ కుంభకోణం" గురించిన పూర్తివివరాలు మీకు తెలిసే వుంటాయి. మొదట బయట పడ్డ వివరాల ప్రకారం స్కూలు పిల్లలు ఈ మహమ్మారి బారినపడ్డట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఇంటర్నేషనల్ స్కూల్స్, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు. అమ్మాయిలు కూడా. అమెరికాలో మనం ఎప్పుడూ మన పిల్లలు ఇంత పెద్ద ఎత్తున డ్రగ్స్ మాఫియాకి టార్గెట్ అవడం ఎక్కడా వినలేదు. ఈ విద్రోహ శక్తులు అన్ని చోట్లా వుంటారు. మన పిల్లల్ని మనం కంటిపాపల్లా చూసుకోవాలి. మన పిల్లలు ఈ దారి పట్టడానికి తల్లి తండ్రులుగా మన బాధ్యత ఎంత అన్నది బేరీజు వేసుకోవాలి. అలాగే తల్లి తండ్రులిద్దరూ రోజంతా పిల్లలకి దూరంగా వుండటం, పాశ్చాత్య సంస్కృతీ ప్రభావం, పిల్లల అమ్మమలు, తాతయ్యల్ని వృద్ధాశ్రమాల్లో వదిలేసి వాళ్ళకి ఓ పెద్ద దిక్కుని దూరం చెయ్యడం ఇలాంటి వాటి గురించి కూడా ఆలోచించాల్సిన తరుణం. ప్రభుత్వాలు ఈ విషయంలో చెయ్యగలిగినది చాలా పరిమితం. పౌరసమాజం ఐక్యంగా నిలబడి పోరాడాల్సిన సమస్య ఇది. ఈ విషయంలో తగిన దిశలో పురోగతి ఉంటుందని ఆశిద్దాం. "మదర్స్-డే" సందర్భంగా ఈ సంచికలో అమ్మ గురించిన రచనలు ఇవ్వడానికి ప్రయత్నించాం. శ్రీ కృష్ణుని కన్న "అమ్మ" కాకపోయినా, పెంచిన తల్లి గోపెమ్మ అమ్మతనాన్ని గొప్పగా చూపిన రచన రాధ కాశీనాధుని గారి "అమ్మ గోపెమ్మ". తను కష్టకాలంలో వున్నా పిల్లల బాగుని కోరుతూ, వాళ్లతో తన అనుబంధాన్ని ఎప్పటికీ కళ్ళలో పెట్టుకోవాలనే ఓ తల్లి పడ్డ తపన డొక్కా ఫణి కుమార్ రచన "అమ్మ కోరిక". అమ్మను కన్నది అమ్మమ్మ. అమ్మమ్మ ప్రేమ ఓ మెట్టు పైనే. ఈ విషయం నిర్ద్వంద్వంగా నిరూపించే కథ "అమ్మమ్మ పెంపకం". నిజానికి అమ్మమ్మలు, బామ్మలు ఇంట్లో వుంటే పిల్లలని డ్రగ్ భూతం వెంటాడదు. అమ్మ తరవాత నాన్న. మానాన్న నాకేమిచ్చాడు? అనుకుంటూ స్వాయంభువుల్లా భావించే వారిని ఆలోచింపచేసే కథ "మా నాన్న నాకేమిచ్చారు?" అవసరాల రామకృష్ణారావు గారి రచన. శ్రీ రమణ గారి "అగ్గిపెట్టె", శేషాద్రి గారి "గురుశిష్య సంవాదం", శ్రీమతి మాలతి "యోగా చెప్పులు-కర్మా అప్పులు" హాస్యాన్ని ఆస్వాదించే వారికి చక్కని విందు. తెలుగు జానపద సాహిత్యంపై ప్రత్యేక సంచిక కోసం మీ రచనలని పంపించమని సుజన రంజని వారి ఆహ్వానం కూడా మీ కోసం.

భవదీయుడు దివాకర్ పేరి

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| అధ్యక్షులవారి సందేశం | 4 |
| తెలుగు కళా సమితి సారధులు – సలహాదారులు | 4 |
| అమ్మ గోపెమ్మ శ్రీమతి కాశీనాధుని రాధ | 6 |
| మహా గీతం కీ.శే. దాశరథి కృష్ణమాచార్య | 13 |
| అమ్మమ్మ పెంపకం శ్రీమతి బలభద్రపాత్రుని రమణి | 14 |
| అమ్మ కోరిక ఫణి కుమార్ డొక్కా | 17 |
| సుజన రంజని ఆహ్వానం | 18 |
| అంతర్జాతీయ మహిళా దినోత్సవం చెంగల్వ | 20 |
| అగ్గిపెట్టె శ్రీరమణ | 23 |
| గురు శిష్య సంవాదం టి. ఆర్. శేషాద్రి | 26 |
| యోగా చెప్పులూ ... శ్రీమతి నిడవోలు మాలతి | 27 |
| భారతదేశంలో మహిళా వ్యాపారవేత్తలు డా. గవరసాన | 30 |
| మా నాన్న నాకేమిచ్చారు? శ్రీ అవసరాల రామకృష్ణా రావు | 33 |


కవర్ పేజీ : "**ఉగాది శుభాకాంక్షలు**"


The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.



Dear TFAS Family Members, Supporters, Donors and Sponsors,
On behalf of TFAS Executive Committee, wish you all a very Happy Ugadi!

We have completed TFAS Ugadi 2017 Celebrations successfully on April 23rd, with SPB50 Live Show at War memorial Theater, Trenton. SPB50 event got great response and more than 2000 people attended. Thanks to our music legend SP Balasubramanyam Garu and his Team for their excellent performance and specially starting the show on time. We have received very positive feedback from many people about SPB50 show and Show was a Grand Success. TFAS is very happy to be part of SPB gari milestone event and make it a grand success. TFAS team definitely cherish this event in TFAS History.

Now we are planning for our upcoming TFAS Annual Summer Picnic on July 9th, at Burke's Park, Washington Road, Sayreville, NJ. I would like to invite you and your families to join us in our TFAS Summer Picnic. TFAS Executive committee is planning for a good summer Picnic program with games, raffles, fun entertainment for entire family.

Once again Thanks to my Executive Committee for actively working and supporting me in all TFAS activities.

Guru Alampalli
President TFAS
president@tfas.net

**Executive Committee : April 2016 - March 2018**



**Guru Alampalli** (President)
Phone: 732 277 8870
Email: president@tfas.net



**Madhu Anna** (Vice President)
Phone: 201 674 5447
Email: vicepresident@tfas.net



**Sreedevi Jagarlamudi** (Secretary)
Phone: 732 470 7055
Email: Secretary@tfas.net



**Ranga Madisetty** (Treasurer)
Phone: 973 207 0132
Email: treasurer@tfas.net



**Renu Tadepalli** (Annual Events)
Phone: 848 248 7285
Email: events@tfas.net



**Indira Vangala** (Community Services)
Phone: 908 692 9346
Email: community@tfas.net



**Satya Nemana** (Membership Services)
Phone: 732 762 7104
Email: membership@tfas.net



**Venkata Vidya Sagar Ammu** (Youth Services)
Phone: 732 539 2848
Email: youth@tfas.net



**Srinivas Bharthavarapu** (IT Services)
Phone: 347 668 9861
Email: it@tfas.net

Committee Advisors



Anand Paluri



Ram Kolluri



Dr. Ramakrishna Seethala



Sudhakar Rayapudi



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**
**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
**(908) 231-1999**

515 Church Street, Bound Brook, NJ
**(732) 356-0420**

203 Towne Center Dr., Hillsborough, NJ
**(908) 359-1639**

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
**(732) 339-8810**

# అమ్మ గోపెమ్మ

## (నాకు నచ్చిన పద్యం)

శ్రీమతి రాధ కాశీనాథుని

ఆ మధ్య మదర్స్ డే నాడు గుడికి వెళ్ళిన నాకు, తెలిసిన పెద్దమనిషొకరు తారసపడ్డారు. యోగక్షేమాలు అడిగేక ఆయన "అన్నట్టు మర్చిపోయాను. హాపీ మదర్స్ డే!" అని శుభాకాంక్షలు చెప్పి, అంతటితో ఆగకుండా "మాతృ దేవోభవ – అంటూ దిన చర్య ప్రారంభించమని బోధించిన సంస్కృతిలో పెరిగిన వాళ్ళకి, ఏడాదిలో ఫలానా రోజునే ఇలా అనాలి అన్న విషయం వింతగా తోచదూ?" అని విశ్లేషణని కూడా జతపరిచారు.

నాక్కూడా నిజమే అనిపించింది. గుడి మెట్లు దిగుతున్న నా దృష్టి మురిపాల కృష్ణుణ్ణి ముద్దుచేస్తున్న యశోదమ్మ చిత్ర పటం, దాని కింద రాసి ఉన్న '*ముద్దుగారే యశోద ముంగిటి ముత్యము వీడు*' అన్న మాటల మీద పడింది. నిజంగా తల్లంటే యశోదే. చరిత్ర కందని దినాల్లో చిన్న కృష్ణుడి తల్లిగా, తరతరాలుగా చరిత్ర పుటల్లో మరపురాని కొమ్మగా, మాయని బొమ్మగా నిలిచిపోయింది ఈ అమ్మ అనుకున్నాను.

మన భాషలో ఈ కథ ఇలా నిలిచిపోవటంలో – భావం శబ్దంలో ఒదిగిందో, శబ్దం భావంలో కలిసిందో, అంతుపట్టని రీతిని పరుగులు పెట్టే, తన కవితాప్రవాహానికి ఆధారం, సహజ పాండిత్యమో, భక్తి పారవశ్యమో తెలియకుండా – గంటం తిప్పిన పోతన్న చేతి మహిమ చాలా ఉంది. ఈయన అక్షరాలా అమ్మకి భక్తుడు. సమస్త మహోన్నత లక్షణాలకి మూల రూపం అయిన అమ్మలగన్న అమ్మని "*క్షోణీతలంబునన్ నుదురు సోకగ మ్రొక్కి నుతింతు..*" అంటూ మొదలు పెట్టి, నాలుగు పద్యాలలో నోరారా స్తుతించాడు భాగవత పీఠికలో. తరువాత తనతల్లి లక్కమాంబను ప్రస్తుతి చేసాడు. ఈ మాతృభక్తి భావమే యశోదా పాత్ర చిత్రణకి అంత చక్కగా మెరుగులు దిద్దిందేమో.

నిజానికి యశోదమ్మ కృష్ణుని కన్న అమ్మ కాదు. పాలిచ్చి పెంచిన గోపాంగన. యోగమాయని కని, ఆ మాయల తెరలలో యశోద, ఆమెతో బాటు గోకులం సమస్తము నిద్రలోకి జారుకుంది. ఇలా నిద్రావస్థలో ఉన్న యశోద పక్కలో 'చిన్ని నల్లనయ్యను' ఉంచి చిఱుతపాప రూపున ఉన్న యోగమాయని పుచ్చుకుని తిరిగి చెరసాలకు చేరుకున్నాడు వసుదేవుడు. ద్రోణుడనే వసువును, అతని భార్య ధరను, భూలోకంలో మానవులుగా జన్మించండి అని బ్రహ్మ కోరితే, 'వైకుంఠుని సేవాభాగ్యం మాకు కలిగేటట్టు వరమిస్తే వెళతాం' అని అడిగారుట ఆ దంపతులు. దానికి ఆ విధాత తథాస్తు అన్నాడట. వాళ్ళే ద్వాపర యుగంలో యశోద–నందులు.

తన పక్కన పొత్తిళ్ళలో ఉన్న చిన్నిపాపడు – తండ్రి సంకెళ్ళు త్రెంచి, చెరసాల చెరలను వదిలించి, మధురానగరిని మాయా నిద్రలో ముంచి, పాపఱేని పడగల నీడన, అర్ధరాత్రి వేళ, ఒదిగి దారిచ్చిన యమునని దాటి వచ్చేడని, ఆ తల్లి ఎఱుగదు. ముద్దుల బిడ్డడిని ఒడిలో చేర్చుకొని మురిసిపోయింది. నందుడు వేదవిదులను పిలిచి బాలుడికి జాతకర్మలు చేయించాడు. ఈ కృష్ణావతారంలో మాత్రం ఆ విష్ణుమూర్తి, ఆనాటి అదితీపుత్రుడైన వామనుడిలా ఉపనయన వయస్కుడై జన్మించి, నా భిక్షాపాత్ర ఏది? నేను బలిని దానం అడగాలి! అంటూ కాళ్ళల్లో చెప్పులు పెట్టుకుని అడగలేదు, సరికదా "*మన యశోద చిన్ని మగవాని కనెనట చూచి వత్తము*" అంటూ గోపికలు వచ్చి, కానుకలు ఇచ్చి "జో జో కమల దళేక్షణ! జో జో కృష్ణా!" అని జోలలు పాడగా, లోకాల నిద్రపుచ్చే స్వామి కళ్ళు మూసుకుని నిద్ర నటించాడు.

ఏబాములెఱుగక యేపారు గట్టికి బసులకాపరి యింట బాముగలిగె
ఏకర్మలు లేక యొనయు నెక్కటికిని జాతకర్మంబులు సంభవించె
ఏ తల్లి చనుబాలు ఎరుగని ప్రోడ యశోద చన్నుల పాల చొరవ యెఱిగె

(భాగవతం, దశమస్కంధం, పూర్వభాగం, 193)

పుట్టుక అనేది లేకుండా ప్రకాశించే ఆ దేవుడికి ఒక పశువుల కాపరి ఇంట్లో జన్మం కలిగింది. కర్మలకి అతీతుడైన ఆ నేర్పరికి జాతకర్మలు జరిగాయి. ఏ తల్లి పాలు ఎరుగని ఆ ప్రౌఢునికి (పెరిగి ఉన్నవాడు) యశోదాదేవి చన్నుపాలలోని మాధుర్యం తెలిసింది.

# BALACHANDAR JAYARAMAN CPA LLC

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**719 Inman Avenue, Suite # 201, P.O. Box 117**
**Colonia, NJ 07067**
**www.jayaramancpa.com**

**Email: Bala@JayaramanCPA.com**
**732-943-7605 (Tel)**
**732-539-0924 (Cell)**
**732-909-7122 (eFax)**

**Member: AICPA**
**Member: NJSCPA**
**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation**

**Low Cost / High Quality Service**

## Prompt & Individual Attention by a CPA

**On-Time Performance**

**High Customer Satisfaction**

- *Tax Planning, Preparation and Representation*
- *Accounting and Auditing Services*
- *New Business Consultation*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*

*For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

*CALL BALA JAYARAMAN CPA @ 732-943-7605*

అన్నీ తెలిసిన ఆ భగవంతుడికి అంతా మాయే. అంతా లీలే. కాని ఆ తల్లికి మాత్రం తన బిడ్డడు నవ్వే ప్రతి నవ్వు, వేసే ప్రతి అడుగు, చేసే ప్రతి చేష్టా ఒక అద్భుతము, అపూర్వము అయిన అనుభూతి. దాన్ని కాదనడానికి, త్రోసిపుచ్చడానికి సాధ్యాసాధ్యాలు అంటూ లేని ఆ దేవదేవుడికి కూడా సాధ్యం కాలేదు. అందుకే ఎన్ని వేషాలు వేసి, ఎన్ని మాయలు చూపించినా, ప్రేమపాశానికి పట్టు బడి, తల్లి ఒడిన పాపడు కావడం తప్పలేదు ఆ జగన్నాటక సూత్ర ధారికి.

కంసుడి ఆజ్ఞ మేరకు, తనను చంపబోయిన పూతన ప్రాణాలని పాలతో కలిపి లాగేసిన ఆ కృష్ణుడికి దృష్టి తీసి, పాలి చ్చి, పాన్పు పై పడుకొనబెట్టి, ఓ పాపడా! నిద్రపోవయ్యా! అని జోలపాడి, జోకొట్ట గలిగిన భాగ్యవంతురాలు ఆ యశోద. తన పాపడు బోర్లాపడగానే బ్రాహ్మణులని పిలిచి, సంభావనలని ఇచ్చిం ది. పండుగ చేసింది. శకటాసురుణ్ణి సంహరించిన ఆ దుష్ట శిక్షకుడు, తన చుట్టూ ఉన్నవారిని మాయ పుచ్చటానికి ఏడుస్తుం టే, ఆ పాపడిని ఎత్తుకుని బుజ్జగించింది. బాలగ్రహం సోకిందని శాంతులు చేయించింది. తృణావర్తుడనే రాక్షసుడు, సుడిగాలి రూపున బాలుడిని చుట్టుముట్టి, పైకి లేపుకు వెళ్ళిన విషయం తెలు సుకుని, ఇలాంటి ఆపద ముంచుకు వచ్చిందే అని వాపోయింది. దైవాన్ని దూషించింది.

> ఇక్కడం బెట్టితిం దనయుఁ డిక్కడ నాడు చుండె గాలి దా
> నెక్కడ నుండి వచ్చె, శిశువెక్కడి మార్గము వట్టిపోయెనే
> నెక్కడఁ జొత్తు నంచుఁ గమలేక్షణ గ్రేపుఁ దొఱంగి ఖిన్న యై
> పోక్కుచు గ్రాలు గోవు క్రియ భూస్థలి వ్రాలె దురంతచింతయై
>
> (భా. ద. పూ. 268)

దూడను కోల్పోయిన గోమాత లాగ పట్టరాని దుఃఖంతో భూమి మీదకి ఒరిగి పోయిందట.

> పుట్టి పుట్టఁడు నేఁడు దొంగిలబోయి మా యిలు సొచ్చి, తా
> నుట్టి యందక ఱోలుఁ బీఁటలు నొక్కపోవిడి యెక్కి చే
> వెట్టఁ జాలక కుండక్రిందొక పెద్దతూఁ టొనరించి మీ
> పట్టి మీఁగడ పాలు చేరలఁ బట్టి త్రావెఁ దలోదరీ!
>
> (భా. ద. పూ. 309)

ఓ యశోదమ్మా! నీ ముద్దుల బిడ్డడు పీటలు, ఱోలు దొం తరలుగా పేర్చి, దాని మీదకెక్కి, అప్పటికి చేతికి అందకపోతే కుండకు చిల్లు పెట్టి దానిలో నుంచి కారుతున్న మీగడ పాలను పట్టుకుని తాగేడు. ఇలా అయితే మేము ఊరు వదిలి పోవాల్సిందే! అంటూ వెన్నలదొంగ ఆగడాలను వినిపిస్తారు గోపికలు. అంతా విని, *“కన్నులు తెరవని మా యీ చిన్ని కుమారుని అవ్వ నేయం దగునే? అన్య మెఱుగడు, తనయంత ఆడుచుండు. మంచివాడి తడు. ఎగ్గులు మానరమ్మ!”* అని వాళ్లనే ఎదురు తిరిగి మందలి స్తుంది. మనసులో అనుమానం ఉన్నా ముద్దుల కొడుకుని కోపించ డానికి మనసు రాదు ఆ తల్లికి. గోపకాంతలు చెప్పిన ఎగ్గులను విని, భయపడుతున్న వాడిలాగా, పరమ సాధువు లాగా, ఆ గడు సు వాడు తల్లి గుండెల్లో తల దాచుకుంటాడు.

అన్న, గోపన్నలు వచ్చి, తుంటరికన్నడు మన్ను తింటు న్నాడని తల్లితో చెబుతారు. తన ఇల్లు, పరాయిల్లు అన్న తేడా లే కుండా, ఇంటింటా దూరి పాలు వెన్నలు తినే బాలుడు మన్నెం దుకు తింటున్నాడో బోధపడలేదు ఆ యశోదమ్మకు. పిల్ల వాడి చెయ్యి పుచ్చుకుని, *“మన్నేటికి భక్షించెదు మన్నియములేలా నీవు మన్నింపవు?” నేను చెప్పిన మాట ఎందుకు వినవు?”* అని విసిగిపోయి, అమాయకంగా అడుగుతున్న తల్లితో:

> అమ్మా! మన్ను దినంగ నే శిశువనో, యాఁకొంటినో, వెఱ్ఱినో,
> నమ్మంజూడకు వీరి మాటలు మది న్నన్నీవు కొట్టంగ వీ
> రిమ్మార్గమ్ము ఘటించి చెప్పెదరు, కాదేనిన్, మదీయాస్య గం
> ధమ్మాఘ్రాణము సేసి, నా వచనముల్ దప్పైన దండింపవే
>
> (భా. ద. పూ. 337)

నా మాటలు నమ్ముతావా? లేక నన్ను నీ చేత కొట్టించాలనుకున్న వీళ్ళ అబద్ధాలు నమ్ముతావా? చూడు నా నోరు మట్టి వాసన వేస్తోం దేమో? అదే నిజమైతే నన్ను దండించు. అని నేరుపులన్నీ నేర్చిన ఆ బాలుడు ఎంతో ప్రేమగా పలికి, తన నోరు చూపించాడు. అంతే!

> ఆ లలితాంగి కనుంగొనె
> ముఖమందు జలధి పర్వత వన భూ
> గోళ శిఖి తరణి శశి ది
> క్పాలాది కరండ మైన బ్రహ్మాండంబున్ (భా. ద. పూ. 339)

బాలుని నోట బ్రహ్మాండాన్ని చూసి సందేహంలో పడి పోయింది తల్లి. ఇది కలా? వైష్ణవమాయా? అసలు నేను యశోదా దేవి నేనా? ఇది అసలు రేపల్లె కాదేమో? అంటూ కొంచం ఆలోచించుకుని, "*బాలుని భంగిని ఇతడు భాసిల్లు గాని, సర్వాత్మకుడాది విష్ణుడు అగుట నిజము*" అని నిర్ణయించుకుంది. కప్పు కొన్న మాయతెరలు జారడం చూసి మళ్లీ మాయ పన్నుతాడు ఆ పరమాత్మ. మోహపుపొరలు కమ్ముకోగానే ఆమె 'సర్వాత్ముడు' అనుకోవడం మానేసి, 'నా బిడ్డ' అని తొడపై కూర్చోపెట్టుకుని ఎంతో మమతతో ముద్దు చేసింది. ఆ యశోదమ్మ జ్ఞాని, భక్తురాలుగా కాకుండా తనని బెదరించి, బుజ్జగించి, ముద్దు మురిపాలలో తేల్చే అమ్మగానే తనకి ఇష్టం అన్నట్టుగా ప్రవర్తించాడు బాలకృష్ణుడు. ఈ సందర్భంలో భాగవత కథను తనకు వినిపిస్తున్న శుకయోగితో పరీక్షిత్తుడు:

ప్రబ్బిన భక్తిని హరిపైఁ
గబ్బంబులు సెప్పి కవులు కైవల్య శ్రీ
కబ్బుదు రఁట హరి పోషణ
మబ్బిన తలిదండ్రు లెచటి కబ్బుదురో

(భా. ద. పూ. 350)

భక్తితో హరినికీర్తన చేస్తూ కావ్యాలువ్రాసే కవులకి మోక్షం ప్రాప్తిస్తుందట. మరి ఆ విష్ణుమూర్తి ఆలనా పాలనా చూసే భాగ్యం కలిగినవారికి ఏం లభిస్తుందో? అని అంటాడు. శుకుడి సమాధానం ఎలా ఉన్నా, జన్మాంతం దాకా ఎందుకు? అప్పుడే, అక్కడే, ఆవిడ ముంగిటిలోకే వచ్చి కూర్చుంది వైకుంఠం. ఈ జన్మలోనే ముజ్జగాలను పాలించే ఆవైకుంఠాధీశుని ఒడిలో ఉంచుకుని లాలించే భాగ్యం ఆ గోపెమ్మకే అబ్బింది.

ఒకనాడు తల్లి యశోద కవ్వంతో పెరుగు చిలికి వెన్న తీస్తోంది. చేరవచ్చి, ఆకలి వేస్తోందని మారాం చేస్తాడు, గారాలు పోతాడు, పేచీలు పెడతాడు కన్నడు. కవ్వాన్ని విడిచి కుర్రవాడిని చేరదీస్తుంది. ఇంతలో పొంగిపోతున్న పాలదుత్తిని పొయ్యి మీద నుంచి దింపడానికి కొడుకుని కింద పెట్టి వెళుతుంది. ఆ పెంకెవాడు తన ఆకలి తీర్చకుండా వెళ్ళిన తల్లి మీద అలిగి కోపంతో కుండ తన్ని పగుల గొట్టి వెన్న తిని పోతాడు. తిరిగి వచ్చిన యశోద బిడ్డ కోసం వెదుకుతుంది. మరో ఇంట్లో రోటి మీద ఎక్కి వెన్న దొంగిలిస్తూ కనబడ్డాడు. యశోదాదేవికి బాగా కోపం వచ్చింది. నేను పిల్ల వాడిని గారం చేసి పాడు చేస్తున్నాను. భయపెట్టాలి అనుకుంది. దండించడానికి కర్ర పుచ్చుకుని తన కేసి వస్తున్న తల్లిని చూసి, రోటి మించి దూకి పరుగుతీస్తాడు గోపాలుడు. నీ వేషాలు నా దగ్గర చెల్లవు. నా చేతికి చిక్కకుండా ఎక్కడికి పోతావు అని వెంట తరిమింది. అతి ప్రయాస పడి పట్టుకుంది కొడుకుని.

చిక్కఁడు సిరి కౌఁగిటిలోఁ
జిక్కడు సనకాది యోగి చిత్తాబ్జములన్
జిక్కఁడు శ్రుతి లతికావళిఁ
జిక్కె నతఁడు లీలఁ దల్లి చేతన్ ఱోలన్

(భా. ద. పూ. 381)

లక్ష్మీదేవి కౌగిట గాని, సనకాది యోగిజనుల హృదయాల్లో గాని, వేదవేదాంగాలలో గాని ఇమడని ఆ హరి లీలగా తల్లి చేత చిక్కి పోయాడు. అలా చిక్కిన వాడిని నవనీత హృదయ ఆ యశోదకి కొట్టటానికి చేతులు రాలేదు. అందుకే తాటినితెచ్చి ఱోటికి కట్టి పడేస్తాను నిన్ను అంది. ఎంత పెద్ద తాడు తెచ్చినా సరిపోలేదు. "*పట్టి కడుపు పెక్కు బ్రహ్మాండములు పట్టుట ఎరిగేనేని ఏల కట్టు?*" తన కొడుకు పొట్టలో బ్రహ్మాండాలన్నీ నిండి ఉన్నాయని తెలిసిననట్టు అయితే ఎందుకు కట్టాలనుకుంటుంది? ఎరగక పోవటం ఏమిటి? చూసిందిగా ఇంతకు పూర్వం. కాని ఏం లాభం? ఆ చూసిన విషయం తాలూకు వాసన లేకుండా ఇంద్రజాలం చేశాడు మరి బాల వాసుదేవుడు.

ఎలాగైనా కొడుకుని ఱోటికి బంధించాలనే పట్టుదలతో ప్రయత్నిస్తున్న ఆ యశోదకి ఒళ్లంతా చెమటలు పోశాయి, కొంగు జారిపోతోంది. తలలో పూలు నేల రాలాయి. తనని కట్టి పడేయ్యాలనే తాపత్రయ పడుతున్న తల్లి అవస్థని చూసి, ఆమెని కరుణించాడు కరుణాసింధువు.

బంధ విమోచనుఁ డీశుఁడు
బంధింపఁ బెనంగు జనని పాటోర్చి సుహృ
ద్బంధుఁడు గావున జననీ
బంధంబునఁ గట్టువడియెఁ బాటించి నృపా! (భా. ద. పూ. 386)

అలా కట్టబడి ఱోలీడ్చుకుని మద్దెచెట్లని కూల్చి నలకూబర మణిగ్రీవులని శాపబంధ విముక్తుల్ని చేస్తాడు. ఇంద్రుడు ఎడతెరపి లేకుం



WE COULDN'T BE MORE EXCITED ABOUT THIS MESSAGE
Yes, WE ARE GROWING
Yes, WE ARE HIRING
Even in this economy
To Find Out How You Can Bring Your Career to LIFE Contact me Today
Thevan Theivakumar, CLF®
Sr. PARTNER, New Jersey Sales Office
(732) 744-3763
ntheivakuma@ft.newyorklife.com
www.ThevanTheivakumar.com
EOE.M/F/D/V
WE STAND STRONG
JOIN OUR TEAM
NEW YORK LIFE
The Company You Keep®
New York Life Insurance Company 399 Thornall Street, 7th Floor Edison, NJ 08837

డా కురిపించిన ఘోరమైన వర్ష ధారల నుంచి గోకులాన్ని రక్షించ డానికి గోవర్ధన గిరినెత్తి లోక రక్షకుడైన గోపాలుడు, లోకధర్మాన్ని పాటించి, తల్లి దండ్రుల మీద భక్తి చూపుతూ, "రా తల్లి! రమ్ము తండ్రీ!" అని ముందుగా యశోదను నందుడిని పిలుస్తాడు.

ఆ లోకైక రక్షకుడిని వేయికళ్ళతో కాపాడడమే ఆ మాతృ మూర్తి కర్తవ్యం, అతడే ఆమె లోకం. తనను పసివాడిగా భావించి పరిరక్షించాలని నిరంతరం తాపత్రయ పడే ఆ యశోదాదేవిని తన నటనలతో, మభ్య పెట్టటము, మురిపించడమే తన కర్తవ్యం అన్న ట్టు ప్రవర్తించేడు బాలకృష్ణమూర్తి.

సెలగోల పట్టుకుని జల
కలశము లోని నీడఁ జూచి కలశ గతుండై
సెలగోలఁ బాపఁ డొకఁ డిదె
తలచెన్ ననుఁ గొట్ట ననుచుఁ దల్లికి జెప్పెన్

(భా. ద. పూ. 418)

చేత కర్రపుచ్చుకుని నీటిమడుగు ముందు నిలబడి తననీడనుచూసి, బెదరిపోతూ, అమాయకంగా తల్లితో, నీళ్ళలో ఉన్న ఆ బాలుడు కర్రతో నన్ను కొట్టటానికి వస్తున్నాడని చెప్పినప్పుడు, తనయుడిని గుండెల్లో పొదువుకుని, భయపడకు! అది వట్టి నీడే! అని బుజ్జగిం చక మరేం చేస్తుంది ఆ పిచ్చి తల్లి. పిల్లలు పేచి పెట్టి ఏడిస్తే తల్లు లు ఏదో సాకు చెప్పి, భయపెట్టి, ఊరుకో పెడతారు కదా. అందరు అమ్మల లాంటిదే యశోదమ్మ.

భిక్షులు వచ్చెద రేడ్చిన
భిక్షాపాత్రమున వేసి బెగడించి నినున్
శిక్షిం చెదరని చెప్పిన
భిక్షులఁ గని తల్లి నొదిఁగి భీతిల్లు నృపా! (భా. ద. పూ. 419)

నువ్వు ఏడ్చావంటే భిక్షువులు వస్తారు. నిన్ను వాళ్ళ భిక్షాపాత్రలో వే సుకుని పోయి శిక్షిస్తారు సుమా! అని భయ పెడుతుంది. నిజంగా వాకిటిలోకి భిక్షువు వచ్చినప్పుడు, భయపడుతూ తల్లి చాటున దా క్కున్నాడుట చిన్నారి కన్నయ్య. చరాచారాలన్నిటిలో తానే నిండి ఉండే వాడికి ఈ లీల ఏమిటి? ఈ మిషతో తన మాతృమూర్తిని సంతోషపెట్టి ధన్యురాలిని చెయ్యడం కాకపోతే. లోకాలన్నిటిని లా లించి పాలించి అలిసిన స్వామి బాలకృష్ణునిగా తల్లి యశోదాదేవి ఒడిలో తనివి తీరా సేద తీరాలనుకున్నాడో, లేక పూర్వ జన్మలో బ్రహ్మ ఆమెకు చేసిన వాగ్దానాన్ని మన్నించాలనుకున్నాడో–కారణం ఏదైనా, ఆయశోదాదేవిని మాత్రం కలకాలంగుర్తుండిపోయే మాతృ మూర్తిగా చేశాడు ఆ హరి.

పోతన్న భాగవతపీఠికలో "*శ్రీ కైవల్య పదంబు చేరుట కు*", ఎవరినో కాదు "*మహా నందాంగనా ఢింభకుని*" (నందపత్ని చిన్ని కుమారుడిని) శరణు కోరడమే కాదు, ఆ తల్లి భాగ్యాన్ని ప్ర శంసిస్తూ:

సంగడిఁ దిరిగెడు శంభుడు
సంగాశ్రయ యైన సిరియు నాత్మజు డై యు
ప్పొంగెడు పద్మజుడును
గోపాంగన క్రియ గరుణవడయ రఖిలేశ్వరుచేన్

(భా. ద. పూ. 387)

సఖుడైన శివుడు,అర్ధాంగి యైన లక్ష్మీ దేవి, పుత్రుడైన బ్రహ్మ కూడా గోపాంగన యైన ఆ యశోదాదేవి లాగ ఆ లోకాధీశ్వరుని కరుణని పొందలేదు అంటాడు. ఆ కన్నడిని కనురెప్పల్లో దాచుకుని పెంచిన ఆ యశోదమ్మ, ఆ అమ్మని మనకందించిన ఆ పోతన్న, ఇద్దరూ ధన్యజీవులు.

## భలే మొగుడు

తెల్లారిన దగ్గరినుంచి ఊరిమీద పడి బలాదూర్ తిరిగొచ్చిన శ్యామలరావు భార్యతో "కాంతం ఈ రోజు లంచ్ ఏమిటి?" అని అడిగాడు విలాసంగా. ఆ మాటకి బట్టలు ఉతుకుతున్న కాంతానికి కోపం నషాళానికి అంటింది. తమాయించుకుని "ఇవాల్టికి నేను ఊరు వెళ్ళాననుకుని మీరే వండుకు తినండి" అంది. లుంగీ ఎగ్గట్టి వంటింట్లో దూరి చక్కగా వండుకుని కడుపునిండా తిని బయటికి వస్తూంటే

"నా కేదీ ..." అనడిగింది కాంతం.

"నువ్వు ఊరునుండి ఎప్పుడొచ్చావు కాంతం?" అమాయకంగా ప్రశ్నించాడు శ్యామల రావు.


Balaji Flowers Usa
Flowers:
Rose Garlands
Lilly Garlands
Milni & Exchange Garlands
Hair Dressings
Hand Ties
Flower Handings & Thorons
Barat & Engagement Garlands
Garlands Made in USA
Wedding Items:
Wedding Items
Rose Garlands
Lilly Garlands
Barat & Engagement Garlands
Mini & Exchange Garlands
Hair Dressings
Hand Ties
Flower Hangings & Thorons
Pooja Items:
Pooja Garlands
Pooja Flowers
Homan Items
Gift Items
Pooja Leaves
Other Wedding Items
Temple Garlands
Snacks
180 Talmadge Road Edison NJ 08817
(Inside IGO Indian Grocery Outlet)
Phone: 848-666-1080
www.balajiflowersusa.com


CITIAIR TRAVEL
888.248.4697
Lowest Airfare Challenge
CITIAIR
Cheap Airfares to India
All Airlines
British Airways,Qatar,
Etihad, Emirates, Air India,
Gulf, Luftansa, and more

# మహా గీతం

కీ.శే. దాశరథి కృష్ణమాచార్య

చరిత్ర పాడని ధరిత్రి చూడని
పవిత్రగీతం పాడండి
విచిత్ర భూతం చూ డండి

నరాలలో తరతరాల గాథలు
శిరస్సులో నరనరాల బాధలు
గిరి శిరస్సుపై హరీంద్ర గర్జన
మన మనస్సులో తర్జన భర్జన
పర ప్రభుత్వపు టురికంబాలు
ప్రజాప్రభుత్వపు గజిబిజి చర్యలు
స్వతంత్రమంటూ పెద్ద మాటలు
కుతంత్రాలతో గ్రుద్దులాటలు
విన్నాం కన్నాం కన్నాం విన్నాం

చరిత్ర పాడని ధరిత్రి చూడని
పవిత్రగీతం పాడండి
విచిత్ర భూతం చూడండి

ఊరి ఊరి పొలిమేరలు మారి
దేశదేశ సహవాసం కోరీ
జాతిమతాలను పాతరవేసి
సామ్రాజ్యాలకు సమాధిచేసి
అడుగు కడుగుకూ మడుగులు కట్టిన
యెడద నెత్తురులు వడబోయించి
ముల్లుముల్లుకూ చిళ్ళిన రక్తం
గులాబీల రంగులై వెలింగి
యూరపు, తూరుపు, ఏషియ, రషియా
భారత, సింహళ, బర్మా, వీట్నాం

అమెరికా, బ్రిటన్ శ్రమజీవులతో
శ్రమజీవులతో, సమభావులతో
అమర్చి కూర్చిన, జగాన్ని మార్చిన
విశాల విశ్వశ్రామిక భూతం
మహోగ్ర భూతం
ఉల్కాపాతం
ఉత్తర ధ్రువాత్యున్నత శీతం
వజ్రాఘాతం
ప్రళయోత్పాతం ...

పరుగెత్తే హిమగిరి
ఎదురు నడచు గంగాఝరి
కంపించే ఇలాతలం
కదలాడిన గభీర సముద్రజలం
పేలిన కోటికోటి తారలు
కురిసిన ప్రళయ వర్షధారలు
గ్రీష్మంలో తగులబడే
పెద్దపెద్ద కొండలు
కరువులతో వణకిన
నిరుపేదల గుండెలు
కేంద్రీకృత పీడిత భూతం

విరాట్ స్వరూపం
మహేంద్ర చాపం
ఉచ్ఛ్వసించితే, నిశ్వసించితే --
నింగి నంటు కరెన్సీ గోడలు
నీల్గుతున్న బాంబుల మెడలు
నుగ్గునుగ్గుగా తగ్గిపోవునట!

"అది రక్తగంగా తరంగమా?
అంత్య మహా యుద్ధరంగమా?"

"అమృతం ముందరి హలాహలం
పంటలు సిద్ధం కానిపొలం
ఫలితానికి ముందటి త్యాగం
నిరుపేదల నెత్తుటి రాగం
పడగెత్తిన మహోగ్ర నాగం
తగలబడే ధనికుల భోగం
అరుణారుణ విప్లవమేఘం
నయయుగ మహా ప్రజౌఘం"

"ఆ మహాతరంగానికి అవతల?
ఆ యుద్ధరంగానికి అవతల?"

"నిజమై ధ్వజమెత్తిన కల,
గగనానికి నిక్కిన పేదల తల
ఉక్కుటడుగు త్రొక్కిడిలో
పడి నలిగిన గడ్డిపోచ
చెక్కుచెదర కొక్కుమ్మడి
చక్కవడిన ఇనుప ఊచ
తెగిపోయిన మృత్యుశవం
వినిపించని ధనారవం."

చరిత్ర పాడని ధరిత్రి చూడని
పవిత్రగీతం పాడండి
విచిత్ర భూతం చూడండి

(రుద్ర వీణ నుంచి ...)

# అమ్మమ్మ పెంపకం

శ్రీమతి బలభద్రపాత్రుని రమణి

మా అమ్మమ్మ సూరంపూడి వెంకట రమణమ్మగారు. స్వాతంత్ర్యం రాక పూర్వం రాజమండ్రి నుండి లక్నో దాకా ఏడాది పిల్లతో ఎనమండుగురు మగాళ్ళతో నడిచి వెళ్ళిందని ఇదివరకో సారి చెప్పాననుకుంటాను. ఇప్పుడు న్యూస్ పేపర్లు తియ్యగానే "పందిపుచ్చయ్య గారి పాదయాత్రా" అంటూ అరడజను టాటా సుమోలు, దాని ముందు తెల్లని మల్లెపువ్వులాంటి బట్టల్లో నుదుట వీర తిలకాలు దిద్దుకుని ప్రతి ఇంటిముందూ నిలబడి అక్కడ ఆడుతున్న పిల్లాడిని ఎత్తుకుని ముక్కుచీమిడి తుడుస్తున్న నాయకుల ఫోటోలు చూస్తుం టే నవ్వొస్తుంది. పాదయాత్రలంటే ఇవా? అలసటొచ్చినప్పుడల్లా జీప్–లు ఎక్కి, కూల్–డ్రింక్స్ తాగుతూ, మధ్యలో రిఫ్రెష్ మెంట్స్ తీసుకుంటూ వీళ్ళు నడిచి ఎవర్ని ఉద్ధరించాలనీ ? ఆనాడు 'ఆన్ ఫూట్ బ్యాచ్' పేరుతొ వాళ్ళు పాదయాత్రలు చేశారంటే దానికో అర్థం వుంది! వెనకాల పోలీస్ నిఘా వున్నా స్వాతంత్రసమరంలో ప్రతి ఒక్కర్నీ పాలు పంచుకోమని స్ఫూర్తినివ్వ డానికి ఊరూరా లెక్చర్లు ఇస్తూ అలా అలా ఆంధ్రా నుండి యూ.పి. దాకా సాగిపోయారు. ప్రజలు తండోప తండాలుగా ఆ పోరాటంలో పాలుపంచుకున్నారు!

ఆ సమరయోధుల గురించి పేపర్లలో రాలేదు. ఆ లాఠీ దెబ్బలు తిన్న యోధుల వీడియో క్లిప్పింగ్స్ ఎవరూ భద్రపరచలేదు! కనీసం నిజంగా దేశం కోసం సర్వస్వం ఒడ్డినవాళ్ళ పేర్లు ఏ చరిత్ర పుస్తకాల్లోనూ లేవు!

అంతెందుకు మా తాత 'సూరంపూడి శ్రీహరిరావుగారు' అరవైమూడు రోజులు నిరాహారదీక్ష చేసినవాడు! ఆయన మిత్రుడు ఎమ్.ఎస్.రాజలింగంగారు మొన్నకూడా ఈవిషయం నాతో పంచుకుని 'He is a great man' అని కంటతడి పెట్టారు. ఆయన ఫోటో మాఇంట్లోకూడా సరైనది లేదు! కాలగర్భంలో కలిసిపోయిన కలికితురాయి!

ఇక మా అమ్మమ్మ మనకథలో హీరోయిన్ అయినా, మా మనవలకి మాత్రం పెద్ద సింహస్వప్నం! పగలంతా గాంధీభవన్లో లైబ్రేరియన్ గా పనిచేసి, సర్వోదయాపాత్ర వసూలు చేసి, హిందీ ట్యూషన్లు చెప్పి కష్టపడేది. రాత్రుళ్ళు నన్నూ, నా పైనున్న మా ఆరుగురు కజిన్ సిస్టర్స్ నీ, నలుగురు అన్నయ్యల్నీ కూర్చోపెట్టుకుని ఇంగ్లీష్ 'రెన్ అండ్ మార్టెన్' గ్రామర్, సాంబమూర్తిగారి లెక్కల పుస్తకం కంఠతా పట్టినట్లు ఆన్సర్లు చెపుతూ చదివించేది. ఎవడికి ఎప్పుడు మంత్లీ టెస్టో, అసైన్ మెంట్స్ మార్కులిస్తారో – ఆవిడకు అన్నీ గుర్తే!

ఆవిడ దుర్గాబాయ్ దేశ్ ముఖ్ తో హాస్టల్లో వుండి చదువుకొచ్చిన ఓల్డ్ ఆంధ్రా మెట్రిక్యులేట్ మరి! అంత స్టాండర్డ్ వుండేది ఆ రోజుల్లో! మాతాత లెక్చర్లు ఇస్తుంటే చుట్టుపక్కల ఊళ్ళో స్టూడెంట్లు రాత్రంతా కూచుని వినే వాళ్ళట. ఆయన్ని తమ ఇళ్ళలో వుంచుకుని ఉపన్యాససప్తాహాలు చేయించేవారట. అంటే వారం రోజులపాటు నిర్విరామంగా అన్నమాట! అందుకే ఆయనకి 'భారతీయ తీర్థ పండిట్' అనే బిరుదొచ్చింది.

మా అమ్మమ్మ పెద్ద హిట్లర్! వయసొచ్చిన ఆడపిల్లలు ఎవరివైపు అయినా చూస్తున్నారా? లేదా వాళ్ళవైపు ఎవరైనా చూస్తున్నారా అన్న విషయం ఆవిడకి తలవెనకాలకూడా కళ్ళున్నట్లు తెలిసిపోతుండేది! ఒకసారి మా ఆరుగురు అక్కల్ని తీసుకుని ఆవిడ మనోహర్ టాకీస్ లో సినిమాకి వెళ్ళింది. మా వెంట క్యారేజ్ లో మినపరొట్టీ, మరచెంబులో మంచినీళ్ళుకూడా వుండేవిలెండి! శ్రీరామనవమి పందిరి అయినా, రైల్వే స్టేషను అయినా, ఆలిండియా రేడియో స్టేషను అయినా, రవీంద్రభారతి అయినా క్యారేజీ, మరచెంబూ తప్పవు! సినిమా టైటిల్స్ ప్రారంభం అయ్యాయి. వెనక వరసలో లంగా ఓణీలతో ఆరుగురు భామలు కూర్చుని వుంటే ముందు వరసలో కూర్చున్న కుర్రాళ్ళకి తెరమీద దృష్టి పోవడం లేదు. ఏదోవంకతో వెనక్కి చూస్తున్నారు. ఒకడు మరీ తరచుగా వెనక్కే చూస్తూ కూర్చున్నాడు. మా అమ్మమ్మ వాడిచెయ్యి గట్టిగా పట్టుకుని, 'బాబూ సినిమా అటు, ఇటుకాదు!' అంది. ఆవిడ పట్టుకి వాడి మణికట్టు 'కలెల్' మని 'కెవ్వు'మన్నాడు.

ఆవిడ పట్టు తెలిసిన మేము ముసిముసి నవ్వులు నవ్వుకున్నాం. ఇంటికి ఎవరైనా వచ్చినప్పుడు పిల్లలు అక్కడే నిలబడి పెద్దవాళ్ళ మాటలు వింటుంటే ఆవిడకి నచ్చేదికాదు. 'లోపలికి నడువు తల్లీ' అని జబ్బని 'కప్ప'లా పట్టేది. చూసేవాళ్ళకి ఏమీ తెలీదు. మనకి మాత్రం ప్రాణం జిలార్చుకుపోతుంది!

ఆవిడదంతా మిలటరీ స్టైలు. పదకొండుమంది మనవలూ టైంకి తినాలి, టైంకి చదువుకోవాలి, టైంకి పడుకోవాలి. ఈవిడకి మా స్కూల్లో మంత్లీ మీటింగులుండేవి. సార్లు అంతా మమ్మల్ని 'అమ్మమ్మ మనవలు' అని పిలిచేవారు. ఏ రోజైనా మేం అన్నం తిని వెళ్ళకపోతే ఈవిడ మా పరువు తీసేసేది. ఇత్తడి గ్లాసులో కాఫీ తీసుకుని తన కొంగుకప్పి మరీ క్లాసురూములోకి తీసుకొచ్చి తాగించేది! లేదా అన్నం కలిపి చెట్టు క్రింద కూర్చోపెట్టి పెట్టేది. మిగతా పిల్లలు నవ్వుతుంటే మాకు తల కొట్టేసినట్టు వుండేది. వయసొచ్చిన ఆడపిల్లలు అందులోనూ కాస్త నదురుగా వుండేవాళ్ళకి ప్రేమలేఖలు రావడం, ఏ కొంటె కుర్రాడయినా సైటు కొట్టడం తప్పవుకదా!

మా పెద్దక్క లక్ష్మిని 'జేకబు' అనే కుర్రాడు సరదాపడి "లక్ష్మీ సినిమాకి వెళదామా?" అని అడిగాడు. అది ఏదో ఘోరమైన కష్టం వచ్చినట్లు ఏడుస్తూ హిట్లర్ అమ్మమ్మకి చెప్పింది. అంతే... ఈవిడ వాళ్ళమ్మనాన్నలముందే వాడితో "ఒరేయ్ నేనూ వస్తానురా...ఆదివారం అంతా కలిసే వెళదాం సినిమాకి. లక్ష్మి చెల్లితోపాటు మిగతా చెల్లెళ్ళూ వస్తారు" అని వాడి పరువు తీసేసింది! వాడికి వాళ్ళ నాన్న బడితపూజ చేశాడు.

నాకు తొమ్మిదో క్లాసులో 'వి.ఏ. శామ్యూల్' అనే కుర్రాడు ప్రేమలేఖ రాశాడు. నేనూ తీసుకొచ్చి మా అమ్మమ్మ చేతికిచ్చాను. ఎందుకంటే నాకన్నా పైనున్న ఆరుగురు అక్కలూ అలాగే చేసేవాళ్ళు! ఒక్కత్తైనా "అలా చెయ్యొద్దు" అనలేదు. అంతే! మా అమ్మమ్మ యధాప్రకారం మర్నాడు అసెంబ్లీ హాలులో వాడికి హెడ్మాస్టారు జార్జి చేత చాకిరేవు పెట్టించేసింది!

'ప్రెమ' ఏంటిరా నీబొంద? 'ప్రే' కి దీర్ఘం ఏదీ? రమణిని 'రమని' అని రాశావేంట్రా? 'ణ' అక్షరం నేర్పలేదా? ఏవయ్యా



సీతారామయ్యా?" అంటూ మా తెలుగుపండిట్ కి కూడా క్లాస్ తీసుకుంది. ఇంక మళ్ళీ ఎవడూ నాకు ప్రేమలేఖ రాయలేదు. కనీసం నావైపు తలతిప్పి చూసేవారు కాదు పాపం.

మా రెండో అక్క వాణీది మరీ పెథటిక్ ఎక్స్పీరియన్స్. డిగ్రీ అయ్యాక ఆర్.టి.సి. లో ఉద్యోగం చేసేరోజుల్లో ఎవరో శాంత అనే ఫ్రెండు ఇంటికి వెళ్ళి ఆ రాత్రి వాళ్ళింట్లో ఫంక్షన్ అయ్యేసరికి లేట్ అయి అక్కడే వుండిపోయింది. ఇది ఎవరూ అప్పటిదాకా చెయ్యని సాహసం! అప్పటికీ ఈ విషయం, సముదాయించి చెప్ప డానికి డిపోలో పనిచేసే ఆడపిల్లలంతా కట్టకట్టుకొచ్చి చెప్పారు కూడానూ. అయినా ఊరుకుంటే మా అమ్మమ్మ ఎందుకౌతుందీ ?

ఆ రాత్రికే నాగపూర్ లో ఉద్యోగం చేస్తున్న మా పెద్దమ్మని పిలిపించింది. వరసగా మూడురోజులూ మూడు పెళ్ళి చూపుల య్యాయి. నాలుగోనాడు సంబంధం కుదిర్చి పదహారురోజుల్లో ముహూర్తాలు పెట్టించి, పెళ్ళిచేసి పంపించి... ఆ రాత్రి నిద్ర పోయింది. దటీజ్ సూరంపూడి వెంకటరమణమ్మ!

మగపిల్లలయినా సాయంకాలం ఏడుదాటాక బయట కెళ్ళాలంటే పర్మిషన్ లేదు! కానీ ఆవిడ ప్రేమా అలా వుండేది. మా ఇంటిముందున్న చిన్న అరుగుమీద ఆవిడతోబాటు ఇంకొక్కళ్ళే పడుకోగలిగేవారు. 'ఈరోజు నేనంటే...నేను' అని అందరం పోటీలు పడేవాళ్ళం. వంతులవారీగా పడుకోపెట్టుకుని కథలు చెప్పేది. ఎవరికి జ్వరం వచ్చినా ఆవిడ నిద్ర పోయేదికాదు. ఎప్పు డు మెలుకువ వచ్చినా నుదుటిమీద చెయ్యేసి చూస్తూ అమ్మమ్మ పక్కనే వుండేది. మా రాము అన్నయ్య బంగాళాదుంపల వేపుడు కోసం పేచీలు పెడితే 'ఒట్టి ఉల్లిపాయలు' వేయించి 'ఆలుగడ్డ ముక్కలు మురళీగాడు తినేసాడురా' అని నమ్మించి అన్నం పెట్టేది. పగిలిన బుడగలు మేం ఊది చిన్నచిన్న బుడగలు చేస్తుంటే, అంగ ట్లో పడతాయేమో అని భయపడి 'అవి బాయిలర్లో వేస్తే పువ్వులోస్తాయని' నమ్మించి నిప్పుల్లో మాచేతే వేయించేది!

బట్టలు ఆరెయ్యడం ఒకరివంతూ, తీసి మడతలు పెట్టడం ఒకరి వంతూ. అలానే కంచాలు పెట్టడం, భోజనాల తర్వాత తియ్యడం, బియ్యం ఏరడం, కూరలు తరగడం ఇలా అన్నీ ఆవిడ డ్యూటీలుగా వేసేది! ఉల్లిపాయ వేపుడు ఆలుగడ్డ వేపుడనీ, "పప్పు పులుసులో పైన బెల్లం వేశాననీ అడుగున వెయ్యలేదనీ" అంటే నమ్మి తినేసిన రాము అన్నయ్య ఎం.డీ. చేసి డాక్టర్ అయ్యాడు. కామినేనిలో అనెస్థిటిస్ట్. అమ్మమ్మ అంటే ఎక్కువ భయపడే మా మురళీ అన్నయ్య ఎమ్. కాం. చేస్తూ ఆవిడకి చెప్పకుండా దివిసీమ తుఫానుబాధితులకి సహాయంచెయ్యడానికి వెళ్ళి శవాలు వెలికితీసి కాల్చాడని కోప్పడుతుందేమోనని భయపడితే, తెలిసి మనసారా ఆనందించి 'అన్నీ వాళ్ళ తాత బుద్ధులే' అని కన్నీళ్ళు పెట్టుకుంది.

కాఫీ పెట్టమంటే 'అబ్బా...నాకు ఇవాళ కాఫీ తాగాలని లేదు' అని, పెట్టాక ముందొచ్చి తాగేసే మా లక్ష్మక్క పెద్ద కుటుం బంలో పడి, బోలెడు భాధ్యతలు మోసి మంచిపేరు తెచ్చుకుంది. అంతేకాదు అమ్మమ్మ అయ్యాక ఎల్.ఎల్.ఎమ్. చేసిన లాయర్! పెళ్ళినాటికి పీ.యూ.సీ. నే!

పెంకితనానికి మారుపేరుగా వుండే నేను మాత్రం బి.ఏ. తోనే సరిపెట్టి ఇలా మీ అందర్నీ వేయించుకుతింటున్నాను. చిన్న ప్పుడు నోట్స్ రాయాలంటే బద్ధకం. ఇప్పుడు రోజుకి ఒక్కోసారి నలభై పేజీలు రాస్తాను!

పరీక్షలొచ్చినా హిందీపాటలు చెవిలోంచి తియ్యకుండా వినే ఉమక్క ప్రొఫెసర్ అయింది. టీచర్స్ ట్రైనింగ్ కోసం ఒక వెబ్ సైట్ నడుపుతోంది.

చిల్లర ఇవ్వమంటే బస్ కండక్టర్ ఏం అనుకుంటాడో అనే మా మొహమాటం శాంతక్క బి.ఎస్సీ. చేసి మంచిబామ్మ అయింది! చిరునవ్వు తప్ప ఏనాడు మాలా గలగలా మాట్లాడి ఎరగని మా విజయక్క... ఇంకా మాటలు పొదుపు చెయ్యడానికి దేవుడి దగ్గరకి ముప్పై ఆరేళ్ళకే తొందరపడి వెళ్ళిపోయింది! మా అమ్మా వాళ్ళు మాకు తెలియకుండా రెండో ఆట సినిమాకి వెళుతుంటే చెప్పులు చప్పుడవకుండా చేత్తో పట్టుకుని ఇది గేట్ దగ్గర సిద్ధంగా వుండేది!

తెలుగు భాషనీ, తెలుగు నవలనీ నాకు పరిచయం చేసిన హను మంతు అన్నయ్య 'అష్టావధానాలు' 'హాస్యావధానాలూ' చేస్తూ 'ఓహో' అనిపించుకుంటున్నాడు! రైల్వేలో సీనియర్ డివిజనల్ ఆఫీ సర్ అయ్యాడు.

చిన్నప్పుడు బూటు లేసులు జుట్టుకి కట్టుకునేదని 'బూట్ లేస్' అని అంతా ఏడిపించిన రమక్క కెనడాలో వుంది.

ఆఫీసునుండి ఆలస్యంగా ఇంటికొచ్చినందుకు వెంటనే పెళ్ళయిన వాణి అక్క పెళ్ళవగానే ఆర్.టి.సి. ఉద్యోగం మానేసి, ఇప్పుడు హాయిగా బెంగుళూరులో మనవలతో ఆడుకుంటోంది. అన్నింటికీ అల్లరిచేస్తూ దుందుడుకుగా వుంటూ వచ్చిన చిన్నిగారు అనే 'శ్రీహరి' అన్నయ్య... తాతయ్య పేరు పెట్టినందుకు అన్న ట్లు ... ఆయనలాగే తొందరగా పైలోకాలకి చేరుకున్నాడు!

అమ్మమ్మ ఆ రోజుల్లో వచ్చిన స్వల్ప ఆదాయంలో మా అందరికీ ఏం పెట్టిందో, ఎలా పెంచిందో కానీ, మేం ఒకర్ని విడిచి ఒకరం ఉండలేం. బహుశా ఒకే తువ్వాలూ, ఒకే సబ్బూ, ఒకే పక్కా, ఒకే ఇల్లూ పంచుకుని పెరిగినందుకు అనుకుంటాను! నెలకోసారి ఏదో ఒకవంకతో అందరం ఒకచోట చేరాల్సిందే. తనివితీరా కబుర్లు చెప్పుకోవాల్సిందే.

అమ్మమ్మ అనురాగంతో పాదులుచేసి, అనుబంధం అనే నీరుపోసి పెంచిన మొక్కలం మేము!

నేను పదోతరగతికి వచ్చేదాకా నాకు సొంత అన్నయ్య మురళి ఒక్కడేనని ... మిగ తావాళ్ళు కజిన్స్ అని తెలియదు!

## అమ్మ కోరిక

**ఫణి కుమార్ డొక్కా**

మాటల మధ్యలో నాన్న “ఒరేయ్! ఇదిగో మీ అమ్మేదో అడుగుతుందిట” అంటూ ఫోను అమ్మకిచ్చారు. “చెప్పమ్మా ఏం కావాలి?” అన్నాన్నేను. “ఏమీ లేదురా చిన్నా! పిల్లలందర్నీ ఓమారు చూడాలని ఉందిరా. వచ్చే వరం దీపావళి కదా. నీకేవ యినా ఓ వారం సెలవలు దొరుకుతాయంటావా...?” అంది అమ్మ తటపటాయిస్తూ. “సెలవలు దొరుకుతాయి. టిక్కట్లే చూసుకో వాలి”. అంటూంటే అమ్మ అందుకుని “అందరూ వద్దులేరా. ఇప్ప టికిప్పుడు అన్ని టిక్కట్లు దొరకడం కష్టమే, పోనీ నువ్వొక్కడివేనా ...” అంతలో వెనకనించి నాన్న అందుకున్నారు. “నీ లౌక్యం మండినట్టే వుంది. వాడికి నేను చెబుతాను గానీ , నువ్వు కిందకెళ్ళి పాలు పోయించుకో. పాలవాడు ఇందాకణ్ణించీ అరుస్తున్నాడు కాకి లాగ” అని ఫోను తీసుకుని, కాస్త గొంతు తగ్గించి “ఒరేయ్ చిన్నా మనమంతా పది పన్నెండేళ్ళ క్రితం దీపావళి ఎలా జరుపుకు న్నామో, ఈ సారి దీపావళి అచ్చం అల్లాగే జరుపుకోవాలని మీ అమ్మేదో పిచ్చికోరిక కోరిందిరా. పాపం వెర్రిది. ఎప్పుడూ ఏదీ కావాలని అడగదు. ఏ కళనుందో, అడిగింది కదాని నేనూ సరేన న్నాను. లండన్ నుంచి బాబిగాడు, ఆస్ట్రేలియా నుంచి అమ్మలూ వచ్చే శనివారం వస్తున్నామని నిన్ననే కన్ఫర్మ్ చేసారు. ఇహ నువ్వు అమెరికా నుండి ఈ ఆదివారం రావడం వచ్చే ఆదివారం వెళ్లి పోవడం. మన ఐదుగురమే ఉండాలట. అదీ విషయం. మళ్ళా ఈ మాటలన్నీ కోడలుదగ్గర అనేవుగానీ, పాపం బాధ పడుతుంది”

“సరే నాన్నా, నేను మానేజ్ చేస్తాను. ఇవాళ టిక్కెట్లు బుక్ చేసి రేపు కన్ఫర్మ్ చేస్తాను మీకు. ఈ కోరికేదో బానే ఉంది” అన్నా ను నవ్వుతూ. “అప్పుడే ఏం చూసావు. ఇక్కడ దిగాక చూద్దువు గానీ తమాషా! సరే నువ్వు టిక్కట్లు సంగతి చూసి ఫోను చెయ్యి. వుంటాను.” అంటూ ఫోను పెట్టేసారు నాన్న.

★ ★ ★

విమానం కుదుపులకి మళ్ళీ ఈ లోకంలోకి వచ్చాను. అప్పుడే హై దరాబాదులో దిగిపోతోంది విమానం. అరగంటలో లగేజీ తీసు కుని బైటకొచ్చే సరికి దూరంగా చెయ్యూపెస్తూ పట్టుచీర కట్టుకుని అమ్మ, పక్కన నాన్న బయట బాబిగాడు అప్పటికే టాక్సీ మాట్లాడేసి ఎదురు చూస్తున్నాడు. “ఎందుకే అమ్మా ఇంత అర్ధరాత్రి నువ్వు రావడం ఎందుకే? నాకేమయినా కొత్తేవిటే?” అన్నాను,

“మీకు పాతైనా, మిమ్మల్ని రిసీవ్ చేసుకోవడం మాకెప్పు డూ కొత్తేరా బడుద్ధాయీ!” అంది అమ్మ.

నాన్నతోటి, అమ్మతోటి కబుర్లు చెపుతూ “పాపం అమ్మ ల్నొదిలేసారేం? దాన్ని కూడా తోలుకొచ్చేయాల్సింది.” అన్నాను నవ్వుతూ. అందరం ఇల్లు చేరాం. కబుర్లు చెప్పుకుని నిద్ర పోయే

సిలికానాంధ్ర సుజనరంజని

# ప్రత్యేక సంచిక కొరకు జానపద రచనలకు మా ఆహ్వానం!

భావితరాలకు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను అందజేస్తు, 'మనబడి ' ద్వారా ప్రపంచవ్యాప్తంగా తెలుగుభాషను విజయవంతంగా నేర్పుతున్నది సిలికానాంధ్ర. అలాగే, 'సుజనరంజని ' పేరిట అంతర్జాల మాసపత్రిక కూడా గత 16 సంవత్సరాలుగా నిరాటంకంగా నిర్వహిస్తోంది సిలికానాంధ్ర.

సిలికానాంధ్ర ఈ సంవత్సరం అక్టోబర్ 7న న్యూజెర్సీ పట్టణంలో "తెలుగు సాంస్కృతికోత్సవం" జరుపబోతున్నది. ఈ పండుగ సందర్భంగా, ప్రతి సంవత్సరంలాగే "సుజనరంజని ప్రత్యేక సంచిక" ను 'జానపదము' అనే ప్రాతిపదికపై ముద్రించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఈ సంచికకు జానపద గేయాలు (పొలం పాటలు, దంపుడు పాటలు, సోదె...); జానపద కథలు (బాలనాగమ్మ, సారంగధర, భట్టివిక్రమార్క....); జానపద సంగీతం (గేయాలకు, పాటలకు సంగీత కూర్పు); జానపద వాద్యాలు (డప్పు, తంబూర, కొమ్ము...); వీధినాటకాలు; జానపద నృత్యాలు (కోలాటం, చెక్కభజన...); జానపద పండుగలు (బోనాలు, జాతరలు, గ్రామదేవతల పూజలు...); ఇతర జానపద కళారూపాలు (బుర్రకథ, గంగిరెద్దులు, పగటి వేషాలు, తోలుబొమ్మలాట...), గిరిజన, కోయ, కొండజాతుల నమ్మకాలు, ఆచారాలు, సంప్రదాయాలు; జానపద కళాకారుల జీవితచరిత్రలు... ఇలా ఎన్నెన్నో, ఇంకెన్నో జానపద రూపాల అంశాలపై లిఖిత వ్యాసాలు, పరిశోధనా పత్రాలు, బొమ్మలు మొదలైన రచనలను ఆహ్వానిస్తున్నాము. కొత్తగా రాసినా లేక ఇంతకు ముందు ఎక్కడైనా ప్రచురింబడిన రచనలైనను సమ్మతమే (రచయితల అనుమతితో ). రచనలు ( టైపు చేస్తే ) 2 నుంచి 5 పేజీలకు మించరాదు.

మీ రచనలు తెలుగులో యూనికోడ్ లో ఉంటే చాలామంచిది. అలా వీలుకానిచో, PDF, పేజీల ఫోటోలు పంపించినను ఫర్వాలేదు.

**రచనలు మాకు చేరవలసిన ఆఖరు తేది: August 15th. 2017**

**రచనలు పంపించవలసిన అడ్రస్: sujanaranjani@siliconandhra.org**

**లేదా (పోస్ట్ ద్వారా)**

**Syamala Devi Dasika**

**5 Bradley Court, North Brunswick, NJ 08902**

**ఈ సంచికను జనరంజకంగా తీర్చి దిద్దటంలో, చక్కటి రచనలను సేకరించే విషయంలో మాకు సహాయము చేస్తారని ఆశిస్తున్నాము.**

మరిన్ని వివరాలకు సంప్రదించండి:

M J Thatipamala 408-386-2909 లేదా Syamala Devi Dasika 732-672-8269

sujanaranjani.siliconandhra.org

సరికి ఏ ఐదో అయ్యింది. మర్నాడందరూ తెమిలేసరికి అపరాహ్నమయింది. నాన్న చెప్పడం మొదలు పెట్టారు.

"సరే! ఇంకా మిగిలిన తమాషా వినండి. రేపట్నుంచీ మన దినచర్య ఇది. తొమ్మిది గంటలకల్లా బాబిగాడు సూటూ బూటూ వేసుకుని ఆఫీసుకి వెళ్లిపోవాలి. తొమ్మిదింపావుకి ... ఒరేయ్ చిన్నా, నువ్వు బేగ్ తగిలించుకుని, ఇంజనీరింగ్ కాలేజీకి వెళ్లిపోవాలి. తొమ్మిదిన్నరకి నేను స్కూటర్ మీద అమ్మలునెక్కించుకుని వెళ్లి, దాన్ని కాలేజీలో దింపేసి ఆఫీసుకి వెళ్లిపోవాలి, అందరికీ అమ్మ లంచ్ బాక్సులిస్తుంది. తీసుకుని వెళ్ళాలి. మళ్ళీ నాలుగింటికి చిన్నా, ఐదింటికి అమ్మలూ, ఆరింటికి బాబీ వెనక్కి రావాలి."

"బావుంది, బావుంది, కానీ అంత సేపు మనం బైట ఏంచేద్దాం?" అన్నాడు బాబి.

"నువ్వు ముందెళ్ళి ఆ మొగలో ఇరానీ హోటల్ దగ్గర వుండు. కాసేపయ్యాక చిన్నా వస్తాడు కదా. ఇద్దరూ కలసి ఏ విశాలాంద్రా కో, సంగీత్ సాగర్ కో పోయి మీక్కావలసిన పుస్తకాలు, డీవీడీలు కొనుక్కోండి. నేనూ, అమ్మలు షాపింగ్ కి పోతాం. ఎంతా ... సోమ, మంగళ, బుధ మూడ్రోజులే. గురువారం దీపావళి, బెంగళూరు లో ఇండియా–ఆస్ట్రేలియా క్రికెట్ మాచ్చీని. శనాదివారాలు మళ్ళీ ప్రయాణాల హడావుడే." అన్నారు నాన్న.

మర్నాడు సోమవారం ఉదయం, నేనూ, బాబి హోటల్ దగ్గర కలుసుకున్నాం. "నాన్న శుక్రవారం గురించి చెప్పలేదు. ఎందుకు?" అడిగాన్నేను. "నాకూ అదే అర్థం కావట్లేదు" అన్నాడు చిన్నా. శుక్రవారం గురించి ఎవరు చెప్పగలరో ఆయన దగ్గరకి వెళ్ళాం. విషయం అర్ధమయింది. ఆ తరవాత మూడు రోజులు ఎల్లా గడిచాయో తెలియలేదు. గురువారం పగలంతా క్రికెట్ చూస్తూ, గోలచేస్తూ గడిపేసాం అందరం. టీవీ సౌండులో ఒకళ్ళ మాట ఇంకొకళ్ళకి వినపడటమే కష్టంగా వుంది. అమ్మ అరగంటకోసారి టీ, గంటకో సారికి తాయిలాలూ తెచ్చి ఇచ్చింది. మేం వస్తున్నామని స్వయంగా చిచ్చు బుడ్లూ, మతాబాలు, జువ్వలూ కట్టి ఉంచారు నాన్న. రాత్రి మేము అవన్నీ కాలుస్తూవుంటే, ఇంటి ముందు ప్రమిదలలో దీపాలు వెలిగించారు అమ్మ, అమ్మలూ. ఒక్కసారి అందరం నిజంగా పదేళ్ళు వెనక్కెళ్ళి పోయాం. ఏదో కాలయంత్రంలో ఎక్కేసి వెనక్కి వెళ్ళిపోయిన అనుభూతి. అమ్మ కళ్ళలో మెరుపు ముందు దీపాలు, దివిటీలు వెలవెలబోయాయి.

శుక్రవారం వచ్చేసింది. పదిగంటలకల్లా మామయ్య కారు సిద్ధంగా వుంది. "ఏమీ లేదురా మామూలు చేకప్పే. మధ్యాన్నానికల్లా వచ్చేస్తాను" అంటూ బాబిగాడినీ, నన్నూ , అమ్మలునీ ముద్దుపెట్టుకుని కారెక్కింది అమ్మ. పక్కన నాన్న కూర్చున్నారు. కారు వెళ్లి పోయింది. వెంటనే అందరం ఫోను దగ్గరకి పరిగెత్తాం. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కి ఫోను చేసి స్పెషలిస్టు డాక్టర్ గారితో మాట్లాడాం. "మీకు తెలుసు కదా. ఈ ఓపెన్ హార్ట్ సర్జరీలు మేము ప్రతీ రోజూ చేస్తూంటాం. ఏమీ భయపడాల్సిన పనేలేదు. జస్ట్


**With Best Compliments from:**

Cosmic
Stone & Tile Distributors

**502 (formerly 475) Jersey Avenue, New Brunswick, NJ 08901**
**Tel: (732) 937 5400 Fax: (732) 937 6969** www.cosmicstone.com

***Wholesale distributors of:***

***Slabs & Tiles:***
Granite, Marble, Onyx
Glass & Jade
Limestone, Travertine & Quartzite
Silestone

***Tiles:***
Polished Porcelain & Glazed Porcelain
Ceramic & Concrete
Limestone & Travertine
Engineered Stone

***New Jersey's Sole Distributor for:***
SILESTONE by COSENTINO

*Also available are beautiful mosaics, chair rails, bullnose and medallions!*

కొన్ని గంటల్లో పూర్తయి పోతుంది. వాల్వ్స్ కొద్దిగా బ్లాకయ్యాయి. సోమవారం చెప్పాను కదా. డోంట్ వర్రీ ... వుయ్ విల్ టేక్ కేర్! “ అన్నారు మా వీధిలో కాపురముండే డాక్టర్ కృష్ణారావు గారు. ఆపరేషన్ పూర్తయింది. శనివారం ఉదయానికల్లా అమ్మ మాట్లాడ గలిగింది.

“ఏరా చిన్నా మీకు ముందే తెలుసా?” అంది అమ్మ అనుమానంగా.

“లేదే తెలియదు.” అన్నాన్నేను.

“ఉత్త వెధవలు. మీరిద్దరూ తోడు దొంగలు. మీకు తెలిసే వుంటుంది ...” అంది అమ్మ నవ్వుతూ.

రాత్రయింది. నాన్నా, అమ్మలూ ఇంటికెళ్ళారు. బాబిగాడు కాఫీ తీసుకు రావడానికి కిందకి వెళ్ళాడు. అమ్మ పక్కనే నేను వున్నాను.

“చిన్నా! మీరంతా అమ్మ ఇలా ఎందుకు చేసింది అనుకుంటున్నారు కదూ. చెబుతాను విను. మొన్న దసరా రోజున గుళ్ళో లలితా సహస్రం చదివివోస్తూంటే ఉన్నట్లుండి ఆయస మొచ్చేసి, ఊపిరందకపోతే నాన్న మన కృష్ణారావు గారికి చూపించారు. ఆయానేమో రెండురోజులు పరీక్షలన్నీ చేసి, ఆపరేషనన్నారు. గుండె ఆపరేషనంటే ఏమయినా జరగవచ్చుకదా... అప్పుడు నా కనిపించింది – నేను చచ్చిపోతే ఎలాగా అని. చావం దరికీ వస్తుంది. కానీ అదీ ప్రశాంతంగా, కోరికలు తీరినవాడికొస్తే అందరికీ హాయి–అనుకున్నాను. నాకింకా తీరని కోరికలు ఏమిటా అని చాలా ఆలోచించాన్రా. ఏమీ తట్టలేదు. నాకన్నింటికన్నా నచ్చిన పనేదైనా చెయ్యాలనిపించింది. అదేమిటో తెలుసా? మా నాన్న గుండెలమీదకెక్కి ఆయనతో ఆడుకోవడం. ఇప్పుడు నేను ఆయన దగ్గరకి వెళ్ళే వయస్సేగానీ , ఆయన రాలేరుగా. అందుకే దాని తరువాత ఇంకేమిటిష్టమా అని అని ఆలోచించాను. మీతోటీ, నాన్న తోటీ సమయం గడపడం ఇష్టమనిపించింది. అందునా బాబిగాడికి వుద్యోగం వచ్చేసి, నీ ఇంజినీరింగ్ పూర్తయిపోతున్న రోజులు తిరిగి ఒక్కసారి గడపాలనిపించింది. ఎందుకంటే–వాడు సెటిలయిపోయాడు. నువ్వింజినీరైపోయి సెటిలయిపోతావనే ధైర్యం, అమ్మల్ని చూసుకోవటానికి నాన్న, అందొచ్చిన ఇద్దరు అన్నలు వున్నారనే ధైర్యం, ఒక భద్రతా భావం. దేనికీ లోటు లేని ఒక గొప్ప జీవితాన్ని నాకిచ్చాడురా దేవుడు. దేవుడు లాంటి మీ నాన్నని, దేశాల్నేలే బిడ్డల్ని – బంగారమంటి కుటుంబాన్నిచ్చాడు దేవుడు. అందుకే ఆయనకి కృతజ్ఞత చెప్పుకోలేని రోజులేదు. ఈ ఆపరేషను పుణ్యమా అని నాకేదయినా అయితే, అయ్యో అమ్మని చూడలేక పోయామని మీరంతా బాధపడతారని రమ్మన్నాన్రా. అందరినీ ఇబ్బంది పెట్టడం ఇష్టం లేకే, మిమ్మల్ని మాత్రమే రమ్మన్నది. మరేం కాదురా. మిమ్మల్ని పొద్దున్నే బయటకి పంపేయడం, సాయంత్రం రమ్మనడం, లంచిబాక్సులివ్వడం ఇవన్నీ పిచ్చి పనులే. కానీ ఆ పనులు ఎం ... త ఆనందాన్నిచ్చాయో మీకు తెలీదురా. ఈ నాలుగు రోజుల్లోనూ నేను జీవితంలో ఆనందాన్నంతా అనుభవించేసాన్రా. ఇహ ఇప్పుడూ ఆ పైవాడు ఎప్పుడు రమ్మంటే అప్పుడు రెడీ ... సరే, కొంచం నిద్దరోస్తోంది. బాబిగాడోస్తే ఇద్దరూ కాస్త కాఫీ తాగి, అలా బైట తిరిగిరండి. ఇంకేం భయం లేదులే.” అంటూ నిద్రలోకి జారుకుంది అమ్మ.

*అమ్మ ఎంత పిచ్చిది!! ఈ ప్రపంచమంతా అలాంటి పిచ్చివాళ్ళతో నిండిపోతే ఎం ... త బాగుండును !!*

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

చెంగల్వ

కాలింగ్ బెల్ శబ్దంతో నిద్ర లేచిన నేను ఈనాడు పేపర్లో వార్తలకోసం తలుపుతెరిచాను. ఎదురుగా పెద్దపెద్ద అక్షరాలతో "అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గారు మహిళలకు అందిస్తోన్న సందేశం"అంటూ. 'బాబోయ్ ఏడయిపోయింది. ఇంకా చాలా పనులున్నాయి, పని మనిషి రాలేదు ఆఫీసులో మీటింగ్. అసలే ఆడబాసు' అనుకుంటూ చదువుతున్న

పేపరు కింద పడేశాను. మళ్ళీ కాలింగ్ బెల్. మావారు ఊరిలో లేరు. పిల్లలు మొద్దు నిద్దర్లు. తలుపు తీస్తే పనిమనిషి.

అమ్మయ్య అనుకుంటూ, "ఏమే రామీ ఏంటి ఇంత ఆలస్యం?" అన్నాను.

"నా బిడ్డకి అస్సలే ఒళ్ళు బాగాలేదమ్మా, రాత్రంతా నిద్దర లేదు"

"మరి డాక్టరుకి చూపించావా?"

"ఏడమ్మా నాకసలు పని తీరికయిత లేదు. మా ఆయన ఒ క్క పనీ చేయడు. పైగా డాకటేరుకు ఈనికి పైసలు లేవన్నాడు. నాకు ఎగస్ట్రా పని చెప్పమ్మా చేస్తా డబ్బులీ నీ కాల్మొక్కుతా "

"అంత వద్దులేగానీ ఈ డబ్బు తీసుకెళ్ళి మీ అమ్మాయిని మంచి డాక్టరుకి చూపించు. మళ్ళీ సాయత్రం వచ్చి పని ముగించు" అని తలుపేసుకుని నిట్టూరుస్తూ మా మగపిల్లల్ని "లేవండ్రా స్కూలు బస్సు వెళ్ళిపోతుంది" అంటూ రొటీన్ లో పడ్డాను.

ఆఫీసుకు వెళ్దామని ఆటో కోసం చూస్తుంటే చిన్ననాటి స్నేహితురాలు సరోజ కనిపించిది. "ఏంటీ నువ్వెప్పటి నుంచీ ఉద్యోగం? ఉద్యోగం చేయననేగా చదువుమాని హాయిగా పెళ్ళి చేసుకున్నావు. పిల్లలని వదిలి నువ్వు రోడ్డుమీదే? నమ్మలేకుండా వున్నాను" అన్నాను. "ఏం చెప్పనే! మావారు హై సొసైటి, లగ్జరీస్ అంటూ పెద్ద ఇల్లోకటి కొని పడేశారు. ఇప్పుడు దాని అప్పు ఎలా తీరుతుందా అని టెన్షన్ ఒకటి. వద్దు వద్దంటుంటే కారు కూడా కొన్నారు. సరే, నేను కూడా ఏదో వేన్నీళ్ళకి చన్నీళ్ళుగా ఉద్యోగం చేస్తున్నాను. ఇప్పుడనిపిస్తోంది, నీలాగా చదువుకుని ఉంటే అని. ఈ వచ్చే జీతానికి పనివాళ్ళని  కూడా పెట్టుకోలేను. ఇక పిల్లల సంగతి సరే సరి. నీకు తెలుసుగా వాళ్ళని ఎంతో జాగ్రత్తగా పెంచాలని నేను పోయిన ఊహలు. ఇప్పుడు అన్నీ పోయాయి. సరేలే, మళ్ళీ కలుద్దాం ఆఫీసుకు ఆలస్యం అయితే జీతం కోస్తారు. దారిలో చాలాపనులున్నాయి" అంటూ అక్కడినుంచి జర జరా నడుచుకుంటూ వెళ్ళిపోయింది సరోజ. స్కూలులో నాకన్నా మంచి మార్కులు వచ్చినా ఆడపిల్ల లకి ఉద్యోగాలెందుకని చదువు మానిపించారు సరోజ అమ్మా నాన్నా. చిన్నప్పుడు ఎంత అందంగా ఉండేదో. ఇప్పుడు టెన్షన్ తో ఎండుకుపోయి మనిషిలాగా కూడా లేదు.

అమ్మయ్య అనుకుంటూ ఆఫీసులో అడుగుపెట్టి పక్కనే వున్న కొలీగ్ సీతను "గుడ్ మార్నింగ్, ఎలా వున్నారు" అన్నానో లేదో ...

"ఆ ... ఏం మార్నింగ్ లెండి, సూర్యుడి కంటే ముందు లేచి ఇంటి పనులు తెమిల్చి అఫీసుకోచ్చేసరికి ఇక్కడ పనిచేసే ఓపికే లేదు. ఎప్పుడైనా అనిపిస్తుంది. మా అమ్మ రోజల్లా చేసే పనిని నేను నాలుగు  గంటలలో పరుగెత్తి చేసి, ఆఫీసులో పది గంటల పైన పనిచేసి పిల్లల్ని విసుక్కుంటూ ఏం సాధిస్తానో ఏంటో అని"

"పోనీ ఉద్యోగం మానేయక పోయారా?" అని నేనంటే, "ఆ ఎట్లా మానేయగలను? నా ఎం.సి.య్యే. డిగ్రీ చూసి చేసుకున్నారు మావారు. ఇప్పుడు అర్ధాంతరంగా మానేస్తే మా  ఆడపడుచుల పెళ్ళిళ్ళు ఎలా అవుతాయి ?పైగా వాళ్ళు అమెరికా సంబంధం కోసం కంప్యూటర్ కోర్సులు కూడా చేస్తున్నారు. అప్పటికీ మా చిన్న ఆడపడుచు 'నేనసలే పెళ్ళి చేసుకోను వదినా నీ కష్టాలు చూస్తుంటే' అంది. నేనూ అదే చెప్పాను పెళ్ళో, ఉద్యోగమో జీవితంలో ఏదో ఒకటే చేయాలి. నా పని రెండు పడవలలో కాళ్ళు పెట్టినట్టుంది. రండి, కాఫీ తాగుతూ ఈ మెటీరియల్  రెవ్యూ చేద్దాం" అంది సీత.

ఇవాల్టికి ఆఫీసు పని ముగించి ఇంటికి వచ్చాను. తలుపు తీస్తుంటే పక్క ఫ్లాటులో రమ్య పలకరించింది.

"బాగున్నారా అక్కయ్యగారు?"

"రా, రా టీ తాగుతూ మాట్లాడకుందాం" అని పిలిచాను. టీ కప్పుల్లో పోసుకుని "ఇప్పుడు చెప్పు, ఏంటీ విశేషాలు"

"ఏం చెప్పను అక్కయ్యగారు మావారు ఆఫీసులో ఏదో ప్రమోషన్లు సరిగ్గా ఇవ్వలేదుట. పై అధికారులతో గొడవపడ్డారు. వేరే ఉద్యోగం కోసం ఎంత ప్రయత్నించినా దొరకలేదు. మీరు నాకేదైనా చిన్నది చూపిస్తారేమోనని . . . ." వాపోయింది రమ్య.

"అంత చిన్న నెలల పాపని పెట్టుకుని ఎలా చేస్తావమ్మా?" అని అడిగాను.

"మా అమ్మ తనకి తోచిన సహాయం చేస్తానంది. మా నాన్నగారికి అన్నీ ఖచ్చితంగా ఉండాలి నాకు తెలుసు అయినా కొన్నాళ్ళు అమ్మ పాపని చూస్తానంది కదా అని ... కొన్ని రోజులు చేస్తే మళ్ళీ సమస్యలుసర్దుకుంటాయని ఇలా నిర్ణయించుకున్నాను" అంది.




**Bayshore Ophthalmology, LLC**



**SUREKHA COLLUR, MD FRCS**
*Board certified Ophthalmologist*
**Fellowship trained in Glaucoma**
NJ Top Docs
New Jersey's Total Healthcare Resource



**MEGGAN C. HEINZ , OD**
*Doctor of Optometry*
**Lic#27OA00597902**
**OM#27OM00040802**

**CATARACT ▪ GLAUCOMA ▪ EYELIDS ▪ PRK ▪ MULTIFOCAL LENS IMPLANTS**
**Femtosecond Laser Assisted Cataract Surgery**

**Visit Our Onsite Optical Shop**
**Evening Hours and Saturdays**
*YOU CAN MAKE APPINTMENTS VIA OUR WEBSITE*
www.bayshoreophthalmology.com

| We Offer CareCredit Low Monthly Payment Plans | *719 North Beers Street • Holmdel* **732 264 6464** | Like us on Facebook |
|---|---|---|

"సరేలే నీ బయోడేటా ఒకటి ఇవ్వు రేపు చూస్తాను. మరి కూరలకి వెళ్దామా?" ఇద్దరం బయలుదేరాం. ఫస్టు ఫ్లోరులో పంకజం మామి ఎదురొచ్చింది. మామి కొడుకులు అమెరికాలో వున్నారు. కూతురు ఊళ్ళోనే ఉంది. అప్పుడప్పుడు వచ్చిపోతుంది.

"మామీ ఏమైనా కావాలా! బజార్లోకి వెళుతున్నాను" అని అడిగాను.ఆవిడకి వయసుతో పాటు నడక కుంటుపడింది. అడపాదడపా ఏమైనా తెచ్చిపెట్టమని అందరినీ అడుగుతూ ఉంటారు. భర్తకు ఈమధ్యనే బైపాస్ అయి ఇంట్లోనే ఉన్నారు.

"కొంచెం శనగపిండి తెచ్చిపెట్టమ్మా. మా ఆయన పెన్షను మా మందులకే సరిపోవటం లేదు. అందుకే తెలిసిన వాళ్లకి స్వీట్లు, జంతికలు చేసి నేనుకూడా అంతోఇంతో సంపాదిస్తున్నాను. కూర్చుని చేసే పనే కదా అని. ఉరికే తిని కూర్చుంటే తోచడం లేదు" అంది. "ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం" అని పూర్వం ఏదో కవి రాసారుట. ఇప్పుడు నేనంటాను "ఏ వనిత జీవితం చూసినా ఏమున్నది గర్వకారణం–నూరేళ్ళ జీవితమంతా ఉద్యోగపర్వం". ఇంటికొచ్చి హాయిగా టి.వి. అన్నా చూద్దామని ఆన్ చేస్తే 'యువతార తరుణ్ అంతర్జాతీయ మహిళాదినం సందర్భంగా ఆడవాళ్ళ ఫోన్లకి సమాధానాలిస్తారుట' అంటూ మొదలయింది. యువతారలు తీర్చే సమస్యలా మనవి అని టి.వి. కట్టి హాయిగా పాతపాటలు విందాం మళ్ళీ పిల్లలు ఆడుకుని వచ్చాక హోంవర్కులు, మ్యూజిక్ ప్రాక్టీసులు హడావిడి అని. తలత్ మొహమూద్ కాసెట్ పెట్టాను. సోఫాలో వాలి కళ్ళు మూసుకుంటే శ్రావ్యంగా వస్తున్న పాట నన్ను మరోలోకానికి తీసుకెళ్లింది.

"జిందగీ దేనే వాలే సున్ .."

ఇదండీ ఉద్యోగం పురుష లక్షణం. స్త్రీకి జరుగుబాటు.

## అగ్గిపెట్టె

**శ్రీరమణ**

ఏమిటో అలా గీసి పారేస్తాంగానీ నిజానికి అగ్గిపెట్టె అంత తీసి పారేయ్యాల్సింది కాదు. అసలు 'ఆంధ్ర సాహిత్యంలో అగ్గిపెట్టె' అనే అంశంపై 'విత్ స్పెషల్ రిఫరెన్స్ టు గిరీశం' – ఒక పరిశోధక వ్యాసం వ్రాసి ఏ యూనివర్సిటీకైనా సమర్పించవచ్చు. 'ఆంతర్యాలు–అగ్గిపెట్టెలు' అనేదాన్ని బరువయిన నవలగా తీర్చిదిద్దవచ్చు. లేడీ సెంటిమెంటుని, క్రైమ్ ని మిళాయించి 'ఓ అగ్గిపెట్టె కథ' అనే పేరెట్టి సినిమాతీస్తే నిక్షేపంగా వుంటుంది. 'శ్రీవారు–అగ్గిపెట్టె' అన్న మినీకథ మినీస్కర్ట్ అంత అందంగా వుంటుంది. 'నిప్పెట్టె లో నెత్తురు చుక్క' డిటెక్టివ్ నవలకి మంచి శీర్షిక. నిత్యకృత్యంలోనే కాదు, మన సంస్కృతిలో కూడా అగ్గిపెట్టెది కూడా అగ్రతాంబూలమే. అగ్గిపెట్టెలు సర్వ సామాన్యంగా దేముడు గూట్లోనో, వత్తులబుట్టలోనో వుంటాయి. ఇంటా–బయటా కూడా సముచిత స్థానం వుంది. "మాస్టారూ! కొంచం మాచ్–బాక్స్ ఇవ్వండి" అని రిక్షాలో వెళ్తున్నా మిమ్మల్ని ఆపి డిమాండ్ చేశాడంటే అతగాణ్ణి అచ్చమయిన తెలుగువాడిగా గుర్తించండి. కొందరు నోరు తెరిచి అడగడానికి కూడా బద్ధకిస్తారు. చుట్టలో, సిగరెట్టో నోట్లో పెట్టుకుని భజన చెక్కలు కొట్టినట్లు చేత్తో సైగ చేస్తారు. ఏ భాషలో అడిగినా జేబులో వుంటే కాదనడానికి నోరు రాదు. ఇంతటి అపూర్వ అరువుసౌకర్యం ఈ భూమ్మీద ఒక్క అగ్గిపెట్టె విషయంలోనే వుంది.

నిత్యావసర వస్తువుల జాబితాలో ప్రథమ స్థానం అగ్గిపెట్టెకు వుంటుంది. ప్రతి బడ్జెట్లోనూ దాని ప్రస్తావన వుంటుంది. భర్త వ్యసనానికి, భార్య అవసరానికి కేంద్రబిందువుగా వెలిగిపోవడం ఒక్క అగ్గిపెట్టెకు మాత్రమె చెల్లిపోయింది. భర్త స్మోకింగ్ హాబిట్ ని అణా–పైసల్లోకి మర్చి తర్జుమా చేసి లెక్కర్లిచ్చే గృహిణి అగ్గిపెట్టెల వల్ల వచ్చే దండగను ప్రస్తావించక పోవడం గమనార్హం. దానిపై గల అభిమానం అలాంటిది.

"అగ్గిపెట్టె కనపడటం లేదు. కాస్త మీ దగ్గరుంది ఇటు పడేయండి" అని వంటింట్లోనుంచి శ్రీమతి కేక వేసినప్పుడు పొగత్రాగడం వల్ల లాభాలేమిటో సోదాహరణంగా చెప్పాలని ఏ పొగత్రాగే భర్తకయినా అనిపిస్తుంది. చిరునవ్వుతో జోడించి అగ్గిపెట్టెను అలా షోగ్గా నడిమింట్లోంచి వంటింట్లోకి విసరినప్పుడు ఆనాటి మేజువాణీ సిగ్గుల పూల చెండు జ్ఞాపకం రాక మానవు.

ఆ విసురికి అగ్గిపెట్టె వెళ్లి వంటింట్లో నీళ్ళ గాబులో నిశ్శబ్దంగా పడినప్పుడు భర్తమొహం అసమర్ధవంతంగా మారవలసివస్తుంది. తడిసిన అగ్గిపెట్టెను, పైట కొంగుతో వొత్తి దమ్ముకున్న అగ్గిపెట్టెను, నడిమింట్లో నిల్చున్నభర్తను మార్చిమార్చి చూసే భార్య కళ్ళలో గతించిన గతాలు కదులుతాయి. గాజుల చేతులు అగ్గిపెట్టెను గీయడంలో గొప్ప సంగీతం వుంది. గల గలలు, గీతల మోతలు అన్నీ కలసి కాసేపు కలవరపెట్టి చివరకు వెలగడం ముక్తాయింపు కాక మరేమిటి?

అగ్గిపెట్టె మాట వస్తే మా వూరి తోట పుల్లయ్య గారు జ్ఞాపకం వస్తారు. ఆయనకి పిల్లా జెల్లా లేరు గాని డొంక వారని ఓ పాతిక ఎకరాల కొబ్బరి తోట వుండేది. చుట్ట నోట్లో పెట్టుకుని పండిపోయిన వయస్సులో, ఎండిపోయిన కొబ్బరి మట్టలకు ఈనెలు తీస్తూ డొంకమీద కూర్చుని ఉండేవాడు. ఆ రోజుల్లో వేసం కాలం నాలుగు నెలలూ ఆ డొంకన ప్రైవేట్ బస్సు తిరిగేది. తోట పుల్లయ్య గారంటే బస్సుస్టాపు లాంటి వారు. వైనంగా బస్సును ఆపి "ఒరేయ్ ! సన్నాసి నిప్పెట్టె ఇవ్వరా". అనేవాడు. ప్రతి ట్రిప్పులోనూ ఆపకుండా వెళ్ళడానికి దమ్ములుండేవి కావు. ఇలా కాదని ఓ రోజున కండక్టరు సీలు విప్పని అగ్గిపెట్టె విసిరేసి చక్కా వెళ్ళిపోయాడు.

వచ్చే ట్రిప్పులో ఆపాడు బస్సుని. "అగ్గిపెట్టివ్వరా సన్నాసి!" అన్నాడు తోట పుల్లయ్య. "ఇందాక నిండు పెట్టె ఇచ్చాను గా" అన్నాడు కండక్టరు విసుగ్గా మొహంపెట్టి. "ఏడిసావు లేరా ! ఒక్క పుల్ల కోసం నిండు పెట్టె తియ్యడం దేనికని సీలిప్పలేదు — నీ దగ్గర పెట్టేరా సన్నాసీ! వెలిగించుకుని ఇచ్చేత్తా" అని తాపీగా అంటే బతుకు జీవుడా అని అగ్గిపెట్టె అందించి నోరు మూసుకున్నాడు కండక్టరు. చుట్ట వెలిగిందని బాగా నమ్మకం కుదిరాక అగ్గిపెట్టె తిరిగిచ్చేసి "ఇట్లా అయితే పుల్లయ్య తోటేట్లా కొనేవాడు. సొమ్ము పాడు చేసుకోకురా సన్నాసీ!" అని సలహా ఇచ్చి గానీ బస్సుని వదిలేవాడు కాదు తోట పుల్లయ్య. దానివల్ల అగ్గి పుల్లయ్య గా ప్రసిద్ధి కెక్కాడు.

ఇదంతా ఎందుకు చెప్పానంటే అగ్గిపెట్టెలో పుల్లలే కాదు ఎకనామిక్స్ కూడా వుంటాయి. పెన్నీలు కలిసి పౌండ్లు అయినట్లు పుల్లలు కలసి పెట్టెలు అవుతాయి. ఒక పుల్లే కదా ఏం భాగ్యం అనుకుంటాం. రోజూ నాలుగు పెట్టెల సిగరెట్లు కాల్చేవాడికి ఒక అగ్గిపెట్టె వెలిగిపోతుంది. అసలు గృహిణి పొదుపరితనం అగ్గిపెట్టె వాడకంలో అర్ధమయి పోతుంది. నిండు పెట్టెని రెండుగా చీల్చి వరు వేరు చోట్ల భద్రపరచడం ఇల్లాలు ఒబ్బిడి తనానికి నిదర్శనం. 'పెట్టెలు వేరయినా పుల్లలు ఒకటేనోయ్' అని మీరు కామెంట్ చెయ్యకండి మరి.

అగ్గిపెట్టేకో పాపులర్ సైజు వుంది. అగ్గిపెట్టె సైజులో రేడియోలు వచ్చినపుడు అందరూ ఆశ్చర్య పడ్డారు. పన్నెండు గజాల నేత చీరెను మడిచి అగ్గిపెట్టెలో పెట్టారనేది చేనేత కళాకారుల కౌశలానికి నిదర్శనంగా చెబుతారు. అద్దె కొంపలెపుడూ అగ్గిపెట్టెల్లాగే వుంటాయి. ఒక పేద ఇల్లాలికది  పోపుల పెట్టె. పిల్లవాడికది ఆట వస్తువు. కొందరికి అగ్గిపెట్టెలో చిల్లర దాచడం అలవాటు. బస్సు టిక్కట్లు భద్రపరచడానికి అనువైనది అగ్గిపెట్టె. తాకట్టు పెట్టడానికి చెవికమ్మలు తీసికెళ్ళేటప్పుడు ఇంటి దగ్గర వొలిచి, అగ్గిపెట్టెలో పెట్టి రొంటిన కట్టుకు తీసుకెళ్ళే పేదరాండ్రు ఎందరో. అక్కడికక్కడ తీసివ్వడానికి ఏదో చెప్పరాని వేదన.

అగ్గిపెట్టెలో అదృష్టం వుందని ఓ మిలటరీ మిత్రుడు చెపుతూండేవాడు. సిగరెట్ పాకెట్ అగ్గిపెట్టె ఒకేసారి అయిపోతే ఆ రోజు అదృష్టం వరిస్తుందని చెప్పేవాడు. "మరి నీకెప్పుడైనా అలా జరిగిందా?" అని అడిగాను. సవా లక్షసార్లు జరిగిందన్నాడు. "అదృష్టం పట్టిందా?" అని గుచ్చి గుచ్చి అడగడం బాగుండదని నేను అడగలేదు.

అదృష్టం మాట ఏమోగానీ ఫిలాసఫీ మాత్రం పిండుకుంటే అగ్గిపెట్టెలో దొరుకుతుంది. ప్రేమించిన హృదయంలా మన జీవితంలో అగ్గిపుల్ల ఒక్కసారే వెలుగుతుంది. అగ్గిపుల్ల–గీసే కొస జీవాత్మ–పరమాత్మల్లాంటివి. ఆ రెండూ ఐక్యం అయినప్పుడే సత్య శివసుందరమయిన జ్యోతి ఆవిర్భవిస్తుంది. శాంటయ్య, శంకరాచార్య, జిడ్డు కృష్ణ మూర్తిల తాత్విక సిద్ధాంతాలను క్రోడీకరించి అగ్గిపెట్టె స్థితికి కుదించవచ్చు. అగ్గిపెట్టెలో నిద్రపోతున్న వెలుగు బావుటాలు వున్నాయి.

అగ్గిపెట్టె సొరుగు తీసిచూడగానే ప్లాట్-ఫారం మీద నిద్రపోతున్న తిరుపతి ప్రయాణికులు జ్ఞాపకం వస్తారు. మన సమాజం కూడా ఇలానే నిద్రపోతోంది అనిపిస్తుంది. వర్గ సంఘర్షణ లోంచే చైతన్యం విప్లవం వస్తుందని అగ్గిడొక్కు, అగ్గిపుల్ల రుజువు చేస్తు

# SUMA FOODS

**Teluguvaari Abhimaana Ruchi**

Quality, Taste
and Service

Ganesh
Murti





Snacks & Sweets by mail
For all your festival needs
Bobbatlu, Khaja, Kajjikaya
Mixture, Burelu and more

We ship anywhere
in the world

Fine Indian catering (Veg/Non-veg)
Event planning & management
Welcome packs & Gift packs
On-site preparation for
Weddings, Munj and
other large events

1184 Cozzens Lane, North Brunswick, NJ 08902 **(732) 940-1300** **sumafoods.com**

## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

## Abrams, Hutchinson & Associates

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

న్నాయి. కొయ్యరాజు నిప్పు టోపీ ధరిస్తే ఏమవుతుంది అన్న ప్రశ్న కు జవాబు వెలిగించిన అగ్గిపుల్ల.

నిండు కుండ లాగే నిండుపెట్టె తొణకదు. సగం సగం పెట్టె పిల్లల కోడిలాగా, ఎండిపోయిన చిక్కుడు కాయలా గల గల లాడుతూ వుంటుంది. జీవితమంతా మందుకొడిగా గడిపేసే అవ కాశం అగ్గిపుల్లకు మాత్రమే వుంటుంది. కొందరి మెదళ్ళు అగ్గిపెట్టెలు–ఆలోచనలు అగ్గిపుల్లలు. ఈ మధ్య చాలామంది కవులు ఖాళీ అయిన అగ్గిదోక్కులాగా పక్కలు అరిగిన అగ్గిపెట్టేల్లా కనిపిస్తున్నారని సాటి కవి కామెంటు. చాలాసేపు స్వీయ కవితలు విన్పించి అభిప్రాయం అడిగిన కవిని నిజంగా మనకు అవసరం వున్నా "అగ్గిపెట్టె ఉందా?" అని అప్పుడు అడగడంవల్ల అపార్థా లకు దారి తీసే ప్రమాదం వుంది.

అగ్గిపెట్టెలో అభ్యుదయం వుంది. సామాజికస్పృహ వుంది. బూర్జువా చేతుల్లో ఉన్న పీడితవర్గం పిడికిట్లో అగ్గిపెట్టె లాంటిది తస్మాత్ జాగ్రత్త.

సామాజికస్పృహకీ, సౌందర్యదృష్టికీ లంకె పెడుతున్నా నని అనుకోకపోతే ఓ విషయం—అగ్గిపెట్టె సరసన లేకపోతె సిగరెట్ పెట్టెలో ఒంటరితనం కనిపిస్తుంది. అంతస్థు లేని డాబా కొంపలా, గూడులేని బండిలా వుంటుంది. కావిడిపెట్టె మీద ట్రంకుపెట్టెలా, సిగరెట్ పాకెట్ మీద అగ్గేపెట్టె ఉంటేనే అందం. బస్సుల్లోనూ, రైళ్ళలోనూ పక్కవాడి దగ్గర అగ్గిపెట్టె అరువు తీసుకుంటామా — ఆ వెలగావలసినది ఒకటి రెండు పుల్లలతో వెలగకపోతే మనం చాలా గిల్టీగా ఫీలైపోతాం. మిస్–ఫైర్ అయినప్పుడల్లా సొంతదారుడు మనవంక క్రూరంగా చూసినట్లు అన్పించి మరికొన్ని మిస్ అయిపోతూంటాయి. ఇహ అరువు తీసుకున్న మాచ్–బాక్స్ మన చేతుల్లో ఖాళీ అయిందా? ఆ యాతన వర్ణించలేను. ఆ ఖాళీ పెట్టెని ఏం చెయ్యాలి? అరువు ఇచ్చినవాడి చేతుల్లో ఎలా పెట్టడం? నరకయాతన పడిపోవాల్సి వస్తుంది. అందుకే భగవాన్ ! నాకెపు డూ అలాంటి స్థితి తెప్పించకు అని ప్రార్థిస్తూ వుంటాను.

ఆ మధ్య ఫామిలీ ప్లానింగు వాళ్ళు అగ్గిపెట్టెల మీద ప్రచారం సాగించారు. ఈ ఏర్పాటు చమత్కారంగా వుంది. రాత్రి పూట అగ్గిపెట్టెని గుర్తు చేసినట్లు అవుతుందని ప్లానింగు వారి ఆశ. "ఈ మధ్య మళ్ళీ అగ్గిపెట్టెలమీద స్లొగన్స్ ఆపేశారేం?" అని కు టుంబ సంక్షేమ శాఖకి చెందిన కొంచం పెద్ద అధికారిని అడిగాను.

"మేం ఎదో అనుకున్నాం గానీ, అగ్గిపెట్టెని దిండు కింద పెట్టి మామూలుగానే శయనిస్తున్నారు.–దీనివల్ల అట్టే ఉపయోగం లేదని గ్రహించాం." అని చెప్పాడు. అందుకే ఆ స్కీముకి అగ్గిపుల్ల గీసేశారట! (రచన దీపావళి' 1990 సంచికనుంచి)

## గురు శిష్య సంవాదం

టి. ఆర్. శేషాద్రి (ఇండియా)

స్వామీ !

ఏమి?

ఈ సారికూడా నన్ను వెనక్కి నెట్టేశారు

ఎవరు? ఏ విషయంలో?

అదే స్వామీ "కోటా సిష్టం" అంటూ ప్రవేశ పెట్టారు కదా. ఆ సైకిల్ స్పోక్స్ లో నా ప్రమోషన్ నలిగి పోయింది. కాలం కలిసి రావాలి నాయనా! దేనికైనా ప్రాప్తం అంటారు చూడూ అదే.

వయస్సు ముదిరిపోతోంది స్వామీ!

అనుభవం పెరుగుతోందికదా శిష్యా! అంతామన మంచికే అనుకో.

★ ★ ★

స్వామీ!

ఆ!

అదే అద్దెవాడు కాళీ చేయ్యనంటున్నాడు. ఏమీ తోచలేదు. కొంత వ్యవధి ఇచ్చావా?

రెండు సంవత్సరాలయింది స్వామీ. వెకేటు చెయ్యమన్న నాటి నుండీ అద్దె పెంచలేదు. వేళకి అద్దె అందటంలేదు.

అదే నువ్వు చేసిన తప్పు పని శిష్యా స్వంత ఇల్లు కట్టు కుని బాడుగ కిచ్చి ఆ "లోన్" లేవో లావుగా వున్నాయంటూ తక్కు వ అద్దె ఇంట్లోకి నువ్వు దూరావు ... అయిందేదో అయింది. ఆ

మధ్యని ఎవరో ఇల్లు, జాగాలు వగైరా వగైరాలు ఖాళీ చేయించి పెట్టే పెద్ద మనుష్యులు వున్నారని చెప్పిన గుర్తు. వాళ్ళని ఆశ్రయించకపోయావా?

అడిగాను స్వామీ, అదో పెద్ద ముఠా. ఓ సంవత్సరం అద్దె అడ్వాన్సు గా కావాలంటున్నారు. తీరా పని అవకపోతే ఏమి దారి?

నిజమే నాయనా! ఈ విషయమే ఉపనిషత్తుల్లో వాఖ్యానించారు. "నాదీ నాదీ " అనుకుంటూ నా ఇల్లు, నా డబ్బూ ... నా .. నా... నోట్ చేసుకో నీదైన వస్తువు వెతుక్కుంటూ వస్తుంది లే. ఎదో ఒకనాటికి ... ప్రస్తుతానికి అంతకంటే మార్గం గోచరించటం లేదు నాయనా !

★★ ★

స్వామీ!

ఇంకేమి?

ఈ సంవత్సరం కూడా మావాడికి మెడికల్ లో సీటు రాలేదు స్వామీ!

మరీ మంచిది. ఆ బి.య్యస్సీ. పూర్తి చేయించు.

నా భార్య పిల్లలూ ససేమిరా మెడికలే అంటున్నారు. ఏమి గతి?

ఆ పరమాత్మకే వదిలేయి!

అదెలా స్వామీ? దీదరులో మూడు లక్షలు! బెంగుళూరులో అయిదు. మణిపాల్ లో పది ! ఇంకెక్కడో ...

శుభం! ఉన్నదేదో వూడ్చి పెట్టు.ఆ విధంగానైనా ధన జాడ్యాన్ని కనీసం ఈ వయస్సులో నైనా వదుల్చుకో ! విద్యాదాన ఫలం సంప్రాప్తిస్తుంది.

మరీ బాగుంది గురువర్యా! వున్న కొద్దిపాటీ ఖర్చు పెట్టేస్తే నా సంగతో?

గతంలో నువ్వే చెప్పావు కదయ్యా . ఈ కాపిటేషన్ లు ఓ మాదిరి కేపిటల్ ఇన్వెస్టుమెంట్ అనీ. కట్న కానుకల రూపంలో ఉత్తరోత్రా బ్యాంకు వడ్డీ కన్నా అనేక రెట్లు లాగేస్తాననీ ...

జమే స్వామీ! పిల్లవాడు కాలేజీలో చేరడమే తడవు అడ్వాన్సు లిచ్చే వాళ్ళున్నారు. కానీ ...

మరింకేమి?

తదుపరి కాలంలో అమెరికా వెళ్లాలనో, 'క్లినిక్కి' పెట్టుబడనో అంతా స్వాహా అవుతుందేమో అని భయం ...

కావచ్చు

అదేంటి స్వామీ ! తరుణోపాయం సెలవియ్యండి.

భజ గోవిందం ! భజగోవిందం! మూఢమతే!! భజ గోవిందం!! ... చెడ్డ రోజులొచ్చినప్పుడు గోవిందుడే నీకు శరణు !

అంతే నంటారా స్వామీ?

ముమ్మాటికీ !!!

## యోగా చెప్పలూ – కర్మా అప్పలూ

**శ్రీమతి నిడవోలు మాలతి**

చెప్పులకి సంబంధించినంతవరకూ నేనింకా పాతరాతి యుగంలోనే ఉన్నాను. అమ్మదేశంలో ఉన్నన్నాళ్ళూ ఏ రెండేళ్ళకో ఓమారు ఓ చెప్పులజత కొంటే సరిపోయేది. కంతిరి బజారులో గానుగ చెట్టు కింద దుకాణం పెట్టుక్కూచున్న గొడారికి అది ఇచ్చి కుట్టించుకున్న రోజులుకూడా ఉన్నాయి. అమెరికాలో వాటిని కస్టమ్ మేడంటారు. అన్నాక వాటి ధర మూడు రెట్లు చెప్తా రు. మాకాలంలో మాఊళ్ళ ల్లో అవే కారుచవక. అమెరికా వచ్చేక మారే ఋతువులతోపాటు పాదరక్షలు కూడా మార్చుకోవాల్సిందే ఇష్టం ఉన్నా లేకున్నా. వీధుల్లో తిరిగిన ప్పుడే కాక ఇంట్లో కూడా చెప్పులఅవసరం ఉంది.

ఇంతకీ కాలిఫోర్నియాలో చలి తక్కువా, షోకులెక్కువా (ధరలమాట సరేసరి) అని తెలిసికొనినదానినై, ఇక్కడికి వచ్చే ముందే కాలానికీ, మాఅమ్మాయి స్థాయికీ తగినజోళ్ళు కొనుక్కోవాలని నిశ్చయించుకున్నాను. మాఅమ్మాయిస్థాయి అంటున్నాను కానీ నిజానికి అమెరికాదేశం అంతటా ఉంది ఈ నఖశిఖపర్యంత పరీక్ష. అంటే మనం ఎదురు పడగానే, జోళ్ళు బాగున్నాయి, శిఖ అందంగా ఉంది అనకుండా సంభాషణ మొదలు పెట్టడం అరుదే.

★★★

ఓ జోళ్ళదుకాణం ప్రాంగణంలో నిలబడి నేను ధరించగలిగినవి ఇక్కడ ఉంటాయా అని చూస్తున్నాను.

“జోళ్లు చూస్తావా?” అంది అమ్మకాల చిన్నది.

“చూస్తున్నాను.”

“ఎలాటి జోళ్ళు?”

“వేసవి చెప్పులు.”

“యోగా చెప్పులా?”

అహో, నా హిండూమోము చెప్పకయే చెప్పును, అది జగద్విదితము అనుకుంటుంటే మరోఆలోచన ఉదయించింది. యోగాభ్యాసానికేవో పద్ధతులూ, నిబంధనలున్నాయని విన్నాను యోగాకి వేరే చెప్పులు అని తెలీదు.

“యోగా చెప్పులా?”

“యోగాచాపలాగే. చెప్పులుకూడా ప్రత్యేకపద్ధతిలో తయారుచేస్తాం.”

“చూపించు. ముందు నేనుచూడాలి. చూసికాని చెప్పను.”

“ఇది భారీ ఉత్పత్తి కాదు. ప్రతి వ్యక్తికీ వారిప్రవృత్తికి అనుగుణంగా తయారు చేస్తాం. ఇటురా. ఇక్కడ కూర్చుని ఈ ఫారం పూర్తి చేయ్యి ముందు.”

ఈ ఫారం పూర్తి చేయడానికి కూర్చునేముందు కూర్చోడానికి కూడా ఏద్దైనా ప్రత్యేకపద్ధతి ఉందేమోనని ఆ పిల్ల మొహంలోకి చూసేను. కానీ అలాటి సూచనలేమీ లేవు. సరే.

యోగసాధన చేసినా చెయ్యకపోయినా జ్ఞానసముపార్జన కాగలదని ఎంచి, ఆమె చూపిన కుర్చీలో కుదురుగా సుఖాసీనురాలినై ఫారం చదవడం మొదలు పెట్టేను. పేరూ, ఊరూ, ఇంటి చిరునామా, కంటిరంగూ, ఒంటి రంగూ, కేశసంపద రంగూ ... ... నాకు అనుమానం వచ్చింది. నా అస్తిత్వం దోచుకోమని, చూస్తూ చూస్తూ సర్వస్వామ్యకలితముగా ఇచ్ఛాపూర్వకంగా వారికి రాసిచ్చేస్తున్నట్టుంది ఆఫారం చూస్తుంటే. తలెత్తి ఆపిల్లవేపు చూసేను.

“ఏంటి, ఏమైనా సందేహాలా?”

“కంటిరంగుకీ కాలిజోడుకీ సంబంధం ఏమిటనీ?”

“నాకు తెలీదు. పూర్తి చేసి ఇయ్యి. అంతే.”

“నాకు జవాబు తెలుసుకోవాలని ఉంది.”

“ఆ ఫారం నేను తయారులేదు. కంపెనీయజమానులు తయారుచేసిన ఫారం అది. ఆఫారం నీకివ్వడం, నీచేత పూర్తి చేయించి, తీసుకుని మాకార్ఖానాకి పంపడంవరకే నా పని.”

“ఈ ఫారం పూర్తి చేయడానికి నేను అభ్యంతరం చెప్తే ఏమవుతుంది?”

“నీ చెప్పులజతకి జీవితకాలం భీమా ఉండదు.”

“ఎవరి జీవితకాలం? నాదా, చెప్పులదా?” “ఎవరు ముందు పోతే వారిజీవితకాలం. నువ్వు పోయినా చెప్పులుంటాయి. చెప్పులే ముందు పోతే మేం సరికొత్త జత తయారుచేసి ఇస్తాం ఉచితంగా.” (హ్! . ఇలాగే దిగుతాం గోతిలోకి. అయినా నేను పోయేక చెప్పులు ఉంటే ఎంత, పోతే ఎంత?).

విజ్ఞానమే నాధ్యేయం కనక మౌనముద్రాంకితురాలినై ఫారం పూర్తిచేసిచ్చి భక్తిప్రమత్తులతో ఆమెకి అందించేను. ఆ అమ్మా యి నిరామయంగా ఆఫారం అందుకుని, అటూ ఇటూ తిప్పి చూసి, మరో ఫారం ఇచ్చింది.

“ఇదెందుకూ?”

“ఇది “కర్మా అప్పు” ఫారం.”

“నాకు అప్పు అఖ్ఖర్లేదు. డబ్బిచ్చేస్తాను.”

“అయినా అప్పుపత్రం పూర్తి చెయ్యాలి.”

“ఎందుకూ?”

“చెప్పేను కదా జీవితకాలం భీమా ఇస్తున్నాం అని. అది అప్పు కిందకే వస్తుంది. రివాల్వింగ్ అప్పన్నమాట.”

“ఫారం పూర్తి చేయడం అయిందా?” “లేదు. ఏం రాయాలో నాకు తెలీడం లేదు. కుడికాలు కొలతలూ, ఎడమకాలు కొలతలూ, బరువులూ – ఇవేమిటి? కాలు బరువు ఎలా తెలుస్తుంది కాలు కొట్టేసి తూస్తే తప్ప.”

“ఆ కొలతలు నేను తరవాత తీసుకుంటాను. మాదగ్గర ప్రత్యేకంగా మిషన్లున్నాయి.”

అబ్బ. మీదేశం ఎంత అభివృద్ధి పొందిందీ! కానీ నా రెండు కాళ్ళూ ఒక్కలాగే ఉన్నాయి. వాటికి విడివిడిగా కొలతలు లేవు.”

"అలా కాదు. ఏకాలుగుణాలు ఆకాలివే. వేలిముద్రలలాగే కాలి ముద్రలు కూడాను."

నాకు చిరాకు కలిగింది. నాబాధ ఆ కొలతలకోసం నా కాలు ఊడదీస్తుందేమోనని. "అలా కాదు. నా రెండు కాళ్ళకీ ఒకే గుణం. అది దుర్గణం. అది అతిగా తిరగడం" అన్నాను విసురుగా.

అమ్మకాలపిల్లకి కూడా చిరాకు కలిగే ఉంటుంది. కానీ చాలా శాంతంగా, చిరునవ్వుతో, "మీరూ గమనించే ఉంటారు. మీరు కాలు తీసి కాలు వేస్తూ ముందుకు సాగుతారు. ఏకాలు నేల మీద ఉంటే ఆకాలుమీద మీబరువు ఒకటిన్నర క్షణం ఉంటుంది. దానికి తగ్గట్టు అంటే మీపదఘట్టనకి అనుగుణంగా మేం మీజోళ్ళు తయారు చేసి ఇస్తాం. మీ జోళ్ళు దీర్ఘకాలం మనడానికి గల రహస్యాలలో అదొకటి."

"ఇంతమంచి సమాచారం తెలుసుకుని రెండు దశాబ్దాలయింది. ఇంకా ఏమైనా ఉన్నాయా?"

"ఈజోళ్ళతో తిరగడం అయినతరవాత మీఇంటి ముఖద్వారం దగ్గర వదులుతారు కదా. ఉదయం తలుపు తెరిచి, కొంతసేపు దక్షిణపుగాలి తగలనివ్వండి. దక్షిణవాయువులు ఇతోధికశక్తినిచ్చి, మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించడానికి తోడ్పడతాయి."

"మాయింటి సింహద్వారం దక్షిణముఖంగా లేదు," అన్నాను దిగులుగా.

"అయ్యో, చెప్పరేం. అది చాలా ముఖ్యం జోళ్ళకే కాదు మీక్కూడా. వెంటనే ఇల్లు మారండి." కాళ్ళీడ్చుకుంటూ ఇంటికొచ్చేను. ఆ తరవాత జోళ్ళవేట ఆపి ఇళ్ళవేట మొదలు పెట్టి తిరుగుతున్నాను. మూడోరోజున కాబోలు లీల కనిపించింది, "ఈమధ్య కనిపించలేదు. ఊళ్ళో లేవనుకున్నాను."

"ఊళ్ళోనే ఉన్నాను. జోళ్ళవేటతో మొదలయిన వ్యవహారం ఇళ్ళవేటకొచ్చింది. కాళ్లరిగిపోయేలా తిరుగుతున్నాను, మా పూర్వులు పెళ్ళికొడుకులకోసం తిరిగినట్టే," అని సూక్ష్మంగా నా పాదరక్షలకథ సాంగోపాంగంగా వివరించేను.

అంతా విని, "నీమొహం," అని సుతారంగా నా విజ్ఞానాన్ని కొట్టి పారేసి, "గుళ్ళపల్లి మార్కెట్లో చూసేవా?" అని జోడించింది లీల.

"లేదే. అలాటి మార్కెట్టొకటి ఉందనే నాకు తెలీదు."

"మన హిందూలే లే. ఈమధ్యే తెరిచేరు."

"మంచి జోళ్ళు దొరుకుతాయంటావా?"

"జోళ్ళూ బీళ్ళూ నాకు తెలీదు కానీ ఈ యోగాపాఠాలూ కర్మాపాఠాలూ ఉండవక్కడ. ఏదో కొంటే తప్ప నువ్వు దుకాణంలోకి ప్రవేశించేవని కూడా గమనించరు వాళ్ళు."

★★★

అన్నట్టు చెప్పలేదనకండి – ఈకథ నిజం కాదు. నిజం చెప్పాలంటే నిక్కచ్చిగా అబద్ధం! నేను జోళ్ళకోసం తిరుగుతున్నప్పుడు, ఒక షాపులో ఒక అమ్మాయి యోగా చెప్పులా అని అడిగినమాట మాత్రం వాస్తవం. (రచయిత్రి బ్లాగ్ నుండి)

## నిద్ర

"డాక్టర్ గారూ... ఈ మధ్య సరిగా నిద్ర పట్టడం లేదు. మంచి మందులేమైనా..." అడిగాడు శ్రీధర్. "చూడండి... నిద్ర పట్ట డానికి మంచి వాతావరణం అవసరం. చక్కని మెత్తటి పరుపు, ఎత్తైన దిండ్లు, సుగంధభరితమైన్ అగరుబత్తి పొగలు, నీలం రంగు కాంతి బల్బు, కిటికీ లకు మంచి కర్టెన్లు వేసుకుంటే నిద్ర దానంతట అదే వస్తుంది" చెప్పాడు డాక్టర్. "కానీ ఆఫీసులో ఇన్ని వసతులు ఏర్పాటు చేసుకోవడానికి వీలు కాదేమో డాక్టర్..."సందేహం వెలిబుచ్చాడు శ్రీధర్.

## సిగ్గు

"సిగ్గులేదటయ్యా నీకు? కూరలు తరుగుతుంటే వేలు తెగిందని సెలవు కావాలంటున్నావా? ఆ మాట అనడానికి నీకు నోరెలా వచ్చింద య్యా" అరిచాడు ఆఫీసర్. "నిజం సార్.... నిజంగానే వేలు తెగింది" వినయంగా అనాడు రంగారావు. "చాల్చాల్లే నోర్ముయ్.... గత పాతిక సంవత్సరాలుగా కూరలు తరుగుతునాను. ఒక్కసారి కూడా నాకు కనీసం గోరు కూడా తెగలేదు. అండర్ స్టాండ్" ఇంకా పెద్దగా అరిచాడు ఆఫీసర్.

# భారతదేశంలో మహిళా వ్యాపారవేత్తలు

డా. గవరసాన సత్యనారాయణ

మహిళలు అంటే ఎవరు? అమ్మలు,లేక అక్కలు,చెల్లెళ్లు, భార్యలు, వదినలు, మరదళ్లు ఎవరైనా కావచ్చు. భారతదేశములో మాత్రము ఇంకా పాతకాలపు పద్ధతులే మహిళలకు అంటగడు తున్నాము. పనిచేసేటపుడు పని మనిషిలాగ, ఏదయినా కార్యము చేసినపుడు మంత్రిలాగ, భోజనము పెట్టేటప్పుడు తల్లిలాగ, పడక పైన రంభలాగ, భూమిలాగ ఓర్పును కలిగి ఉండాలి, రూపములో లక్ష్మిలాగ, ఈఏడు లక్షణాలు కులధర్మపత్నికి ఉండాలి అని హిందూ ధర్మం చెపుతోంది. ఇది స్త్రీలపై మగవారు రుద్దిన అధికార ము అని స్త్రీవాద సాహిత్యము చెపుతోంది. ఈఏడు లక్షణాలలో స్త్రీలకు వాణిజ్యసంబంధమయిన లక్షణాలు ఆపాదించబడలేదు. అందువల్లనే 'భారతదేశంలో మహిళా వ్యాపారవేత్తలు' ఉన్నారు అంటే మనము గర్వించదగ్గ విషయము.

భారతదేశంలో స్త్రీలు 48%, అయినా కంపెనీల బోర్డుల లో 8%, 'చైర్-వుమన్' గా 3%గా ఉన్నారని డెలాయిట్ కంపెనీ సమాచారం. చదువుల్లో తేడా, సిరిలో తేడా, అయినా దీక్షగా పని చేసి మగవారిని మించి స్త్రీలు పెద్ద ఉద్యోగాలు చేస్తున్నారు.

రాజకీయనాయకులైన మహిళలకే పేరు, ప్రఖ్యాతులు లభిస్తాయి, కాని మహిళావ్యాపారవేత్తల గురించి ప్రజలు పట్టించు కోరు. రాజకీయనాయకుల గురించి అందరకు తెలుసు. అమెరికా లో నివసిస్తున్న భారతజాతికి చెందిన మహిళల గురించి నాకు తెలుసు. కాని మాతృదేశమయిన భారతదేశంలో కూడా వ్యాపార ము చేసి పేరుప్రఖ్యాతులు గడించిన స్త్రీలు ఉన్నారని గ్రహించాను. అందులో కొద్దిమంది గురించి మాత్రమే ఈవ్యాసములో ప్రస్తావిం చాను.

### వందన లూత్ర:

వందన చదువుకున్నది న్యుడిల్లీలోని స్త్రీల పోలిటెక్నిక్ లో. ముఖేష్ తో 1980లో వివాహం తరువాత గృహిణిగా జీవించింది. జర్మనీ, ఇంగ్లాండు, ఫ్రాన్సు దేశాలలో 'అందము, ఆరోగ్యం' గురించి తెలుసుకుంది. వి.యెల్.సి.సి. అనే సంస్థను 'అందం, ఆరోగ్య ము', అందరకూ అందుబాటులో ఉండాలి' అన్న సదుద్దేశంతో 1989 లో స్థాపించారు. వి.యెల్.సి.సి. సం స్థ ఆదాయం 2015 సంవత్స రములో 1084 కోట్ల రూపాయిలు. ఆమెకు 40 శాతం వాటా వి.యెల్. సి.సి.లో ఉంది. దానిని బట్టి అమె ఆదాయ మెంతో మీరు గ్రహించవచ్చు. 'అందం, ఆరోగ్యము' గురించి రెండు పుస్తకాలను రాసారు. ఆమె వయస్సు 56 సంవత్స రాలు.అమర్ జ్యోతి చారిటబుల్ ట్రస్టుకు, ఖుషీ అనే స్వచ్ఛంద సంస్థలకు నాయకురాలిగా ఉన్నారు. 2007 సంవత్సరము నుండి అనేక బహుమతులను గెలుచుకున్నారు.



### కిరణ్ మజుందార్ షా:

దేశములో పెద్ద కంపెనీ అయిన బయొకాన్ కు ఆమె మేనే జింగు డైరెక్టరు. ఆమె ఆస్తి కొన్ని వేల కోట్లరూపాయిలలో ఉంటుందని అంచనా. ఆమె ఆధ్వర్యములో బయోటెక్నాలజీలో, మందుల ఉత్పత్తిలో, చేసినపరిశోధనలకు, ఫ్రెంచి ప్రభుత్వము 2016 సంవత్సరములో, ఆమెకు బహుమతిని ప్రకటించింది. కిరణ్ తల్లిదండ్రులు బెంగళూరులో స్థిరపడ్డారు. ఆమె బెంగ ళూరులోనే చదువుకొన్నది. తండ్రి 'బ్రూ-మాస్టరు'గా బెంగ ళూరులో పనిచేయటంవల్లన, ఆయన కూతురుకూడా 'బ్రూ-మాస్ట రు'గా తయారుచేయాలని ప్రయత్నించాడు. పూర్వం భారత దేశంలో కుమ్మరి కొడుకు కుమ్మరిగా, చాకలి కొడుకు చాకలిగా తరిఫీదయ్యేవారు. అదే పద్ధతిలో ఆమెతండ్రి కూడ ప్రయత్నం చేసి ఆస్ట్రేలియాదేశానికి బ్రూ-మాస్టరు కోర్సులు చేయమని పంపిం చాడు. ఆమె బ్రూమాస్టెరుగా తయరయ్యింది కాని, సారా తయారు చేసే కంపెనీలలో ఉద్యోగం దొరకలేదు. ఆమె చాలా సంవత్సరా

లు'కన్సల్టెంటు'గా పనిచేసింది. భారత దేశములో 'బ్రూ మాస్టెరు' గా ఉద్యోగం దొరకక స్కాట్లాండు దేశం వెళ్ళిపోవాలని నిర్ణయించుకుంది. అపుడే ఐర్లాండునుండి లెస్లీ ఆఖన్ క్లాసు అనే ఆమె 'బయొకన్ బయొకెమికల్స్' అనే సంస్థకు అధిపతి, భారత దేశములో వ్యాపారము మొదలిపెట్టాలి అని అలోచన చేసింది. కిరణ్ ను కలసి, ఆమె పని, చురుకుతనం, మేధా సంపత్తికి ముచ్చటపడి, భాగస్వామిగా తీసుకొంది. అలా బయొకన్ సంస్థ ప్రారంభమయి, ఇప్పుడు కొన్ని వేల కోట్ల రూపాయల ఆర్జన కు ఎదిగింది.



కిరణ్ స్నేహితురాలు,ఆమె తల్లి కేన్సర్ వ్యాధితో చనిపోయారు. అందుకు కేన్సరు మందులు తయారీకి సిద్ధపడింది. అందుకు తగిన లేబోరేటరీని నిర్మించి, పరిశోధనలు ప్రారంభించింది. అనేక కొత్త మందుల ఉత్పత్తికి కారణమయింది. బయోటెక్నాలజిలో, బయోఫార్మసూటికల్స్ లో ప్రగతిని సాధించినందుకు ఎన్నో బహుమతులను గెలుచుకుంది.

**నీతా అంబాని:**

నీతా అంబాని రిలయన్సు ఫౌండేషన్ కు అధినేత. రిలయన్సు ఇండస్ట్రీసుకు నాన్-ఎక్సిక్యుటివు డైరెక్టరు. ఇవేకాక, ఆమె 'ముంబాయి ఇండియన్సు '(క్రికెటు టీము)ను, అనేక కళాఖండాలను కూడా స్వంతము చేసుకుంది. నా అనుమానము ఏమిటంటే, నీతా-ముఖెష్ ల వివాహము, 'ప్రేమ వివాహమా? లేక పెద్దలు కుదిర్చిన సంబంధమా?' నీతా డేన్సు చేస్తుండగా చూసి, 'ఈమె



తగిన కోడలు, ముఖెష్ కు సరిపడిన జోడీ' అని ధీరుభాయి అంబాని (మామగారు) అభిప్రాయపడ్డారు. ఒక కథనము ప్రకార ము ముఖెష్ కారు నడుపుతుండగా ఎర్రదీపము దగ్గర కారును ఆపాడు. పచ్చదీపము వచ్చినా కారును కదపలేదు. 'కారును ముందుకిపోనీయి' అని నీతా హెచ్చరించింది. అపుడు ముఖెష్ ఏమన్నాడు అంటే 'నీవు పెళ్ళికి వప్పుకున్న తరువాతే కారు కదులుతుంది.' అని. నీతా ఒప్పుకుంది. ఇంటెర్నేషనల్ ఒలింపిక్ కమిటీకి మెంబరుగా నీతా అంబాని ఎన్నిక అయింది. ఇటువంటి గౌరవము ఒక భారతీయ మహిళకు లభించటం గొప్పవిషయము. ప్రోజెక్టు దృష్టి (అంధులకు చూపినిచ్చే కార్యక్రమము)లో చురుగ్గా పాలుగొంటుంది. 'ధీరుభాయి అంబాని ఇంటెర్నేషనల్ బడి' ఆమె ఆధ్వర్యములో నడుస్తున్నది.

**అరుంధతి భట్టాచార్య:**

అరుంధతి భట్టాచార్య కలకత్తా లో పుట్టినా, తండ్రి



బొకారో స్టీలుప్లేంటు లో పని వల్లన, ఆమె భిలాయిలో పెరి గింది. తల్లి బొకారోలో హోమియోపతీ వైద్యము చేయటము వల్లన, బొకారోలో సెయింటు జవేవియర్ స్కూల్లో చదువుకొంది. కలకత్తాలో లేడి బ్రబౌర్నె కాలేజిలో, జాదవ్ పూర్ యూనివర్సిటీలో ఇంగ్లీషు లిటరేచరు చదివారు.ఆమె ఎం.బి.ఏ చేయలేదు. ఆమె స్టేటు బేంకు ఆఫ్ ఇండియా లో ప్రొబేషనరి ఆఫీసరుగా చేరారు. అంచెలంచెలుగా, అన్ని రకాల బేంక్ వ్యవహారాలు చూసి, చేసి, ఇపుడు ప్రధమ మహి ళగా చైర్-పర్సన్ హోదాలో ఉన్నారు. ఆమె ఆధ్వర్యములో ఎస్.బి.ఐ చాల కొత్త వ్యాపారాలు మొదలు పెట్టింది. స్త్రీలకు రెండు సంవత్సరాలు సబ్బాటికల్ సెలవును మంజూరు చేయడం ఆమె ఆలోచనే. సబ్బాటికల్ సెలవు తీసుకున్న వ్యక్తీ ఆ సమయాన్ని తన కెరీర్ లేదా విద్యా సంబంధమయిన క్వాలిఫికేషన్లను అభివృద్ధి చేసుకోవాలి. ఆమెకు ఇపుడు 60 సంవత్సరాలు. అక్టోబరులో పదవీ విరమణ చేయాల్సి ఉండగా, ఆమెకు ఒక సంవత్సరం పదవిని పొడిగించింది. తీర్చని అప్పులు (నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్) తగ్గించటములో చొరవ చేపించింది. స్టేటు బేంకు ఆఫ్ ఇండియాలో విడిగా ఉన్న స్టేట్ బేంక్ లను కలపి ఒకటిగా చేయాలని, ఆమె ఆధ్వర్యములో తీర్మానించారు. అరుంధతి భట్టాచార్య ప్రపంచ దేశాలలో శక్తివంతమయిన స్త్రీలలో రెండవ మహిళగా పేరును తెచ్చుకుంది.

**చందా కొచార్:**



ఆమె జోధ్‌పూర్ లో పుట్టినా, చదువుమాత్రం జయపూర్ లో సెయింటు అంజెలా సోఫియా స్కూల్లో చదువుకొంది. తరువాత ముంబాయివెళ్ళి జయ హింద్ కాలేజీలో బి.ఏ. చేసింది. 1982లో కాస్టు ఎక్కౌంటెన్సీలో తర్ఫీదుపొందింది. జమెన్ లాల్ ఇన్స్టిట్యూట్ లో మేనేజిమెంటు స్టడీస్ లో మాస్టెర్సు చేసింది. ఆమెకు రెండు బహుమతులు వచ్చాయి. ఒకటి వొక్-హార్ట్ గోల్డ్ మెడల్, రెండోది జె.యెన్.బోసు గోల్డ్ మెడల్ లభించాయి. ఆమె 1984లో ఇండస్ట్రియల్ క్రెడిటు అండు ఇన్వెస్ట్ మెంటు కార్పోరేషను ఆఫ్ ఇండియాలో (ICCI) మేనేజిమెంటు ట్రయినీగా చేరింది. చదుకునేటప్పుడే అమె తెలివిని చూపించారు. ఇండస్ట్రియల్ క్రెడిటు అండ్ ఇన్వెస్ట్ మెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో అంచెలు అంచెలుగా ఎదిగారు. ఆమె 1990 సంవత్సరములో అయి.సి.అయి.సి.అయి.(ICICI) బేంకును ప్రారంభించారు. అమెకు 2011 సంవత్సరములో 'పద్మ భూషణ్' బహుమతిని ప్రకటించింది. కెనడాలో ఉన్న కార్లటన్ యూనివెర్సిటీ వారు 2014 సంవత్సరములో గౌరవ డాక్టర్ ఆఫ్ లాస్ బిరుదును ఇచ్చి గౌరవించింది. ఇపుడు ఆమె అయి.సి.అయి.సి.అయి బేంకు లిమిటెడ్కు మేనేజింగు డైరెక్టర్ అండ్ చీఫ్ ఎక్సుక్యూటివ్ ఆఫీసర్ గా ఉన్నారు.

## సెల్ఫ్ సర్వీస్

వెంకప్ప మొదటిసారిగా ఫైవ్-స్టార్ హోటలు కెళ్ళాడు. టీ ఆర్డరిచ్చాడు. సర్వరు టీ-బాగ్గు, వేడి నీళ్ళు, పాలు, పంచదార తెచ్చి టేబులు మీద పెట్టాడు. వాటితో తనే టీ చేసుకోవాలని తెలిసి వెంకప్ప ఆశ్చర్య పోయాడు. ఇంకేవయినా కావాలా? అని అడిగిన సర్వర్ తో "ఆకలిగా వుంది. వేడి బజ్జీలు ఉన్నాయా?" అని అడిగాడు వెంకప్ప.

"వున్నాయి. తెమ్మన్నారా?" అన్న సర్వర్ తో "ఒద్దులే.. " అన్నాడు వెంకప్ప కొంచం భయపడుతూ. "ఏం?" అని అడిగాడు సర్వర్.

"బూర్లె మూకుడు, నూనే, పిండీ, కూర ముక్కలూ, స్టవ్వూ .. నా మొఖాన పడేస్తే నేనేం చేసేదీ? " బావురుమన్నాడు వెంకప్ప.

## కోడి – పెళ్లి రోజు

"ఏవండోయ్... రేపటికి మనకు పెళ్లై 15ఏళ్లు- ఓ కోడిని తీసుకురండి కోసుకుందాం", మొగుడికి చెప్పింది సుందరమ్మ. "తీసుకు రావచ్చు. కానీ మనం 15 ఏళ్ల క్రితం చేసిన తప్పుకి దానిని శిక్షించడం ఎందుకా..? అని ఆలోచిస్తున్నాను....!" చెప్పాడు సుందరయ్య.

## వెడ్డింగ్ యోగా

పెళ్లి రోజు గిరీశానికి గొప్ప సలహా ఇచ్చాడు అతని స్నేహితుడు , యోగా స్పెషలిస్టు సోమరాజు. "నీ భార్య ఏం మాట్లాడినా సరే.. తలను పైకీ కిందకి ఊపాలి..!" అన్నాడు సోమరాజు "ఎందుకు..?"అడిగాడు గిరీశం "ఎందుకంటే.. ఈ యోగా ప్రక్రియ వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. అంతేకాకుండా బీపీ కంట్రోల్‌లో వుంటుంది. గుండెపోటు రాదు.. అన్ని చికాకులు దూరం అవుతాయి. కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ తలను అడ్డంగా ఊపారో దీనివల్ల అన్ని సమస్యలు ఉత్పన్నమవుతాయి... బదులిచ్చాడు సోమరాజు.

## బెగ్గర్స్ గిఫ్ట్

"నాకు ఆ బిచ్చగాడంటే అసహ్యం." అంది కాంతామణి. "ఎందుకు? అమాయకంగా అడిగాడు కాంతారావు.

"వెధవ, నిన్న వాడికి భోజనం పెడితే, ఈ రోజు వంటలు బాగా ఎలా చెయ్యాలన్న పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చాడు." పళ్ళు కొరికింది కాంతామణి.

# మా నాన్న నాకేమిచ్చారు?

శ్రీ అవసరాల రామకృష్ణా రావు

ఫిఫ్తు ఫారం మొదలు బియ్యస్సీ దాకా ఒకేచోట కలసి చదువుకొని బ్రతుకుతెరువు కోసం ఎవరిమటుకు వాళ్లు విడిపోయినా రవణమూర్తీ రామ్మూర్తుల మనస్సులు మాత్రం ఎప్పుడూ కలుసుకుని కబుర్లు చెప్పుకుంటూనే ఉంటాయి. అందుకనే ఒక మూర్తి ఈ లోకం నుంచి తప్పుకున్నా రెండవ మూర్తి లోకంలో మాత్రం ఆ మూర్తి స్ఫూర్తి ఎప్పటికీ కళకళలాడుతూనే ఉంటుంది. అలాంటి ఒక సందర్భంలో రవణమూర్తి ఓసారి స్నేహితుడి కొడుకుని చూడ్డానికి వచ్చాడు.

"ఇదిగో, అలా నువ్వు కంట తడి పెడితే నేను రాకనే పోదును. మామూలు రకం పరామర్శలకయితే రోజులు దాటకుండానే వచ్చి ఉందును; మూడు నెలలు దాటాక రావడమెందుకూ?"

రవణమూర్తి గోపాలం చెయ్యి మొహంనించి బలవంతంగా అడ్డు తీసేశాడు. గోపాలం రెండు కళ్లల్లోంచీ కన్నీళ్ళు కాలవలుగట్టేయి. "ఓహో అంటే ఓహో అనుకునే స్నేహితులు వందల కొద్దీ ఉన్నా మనస్సు విప్పి చెప్పుకునేవారు ఏ ఒకరో యిద్దరో ఉంటారు. నెల్లాళ్లకి ఒకమారయినా మీగురించి వింటేనేగాని నాన్నగారికి తోచేది గాదు బాబాయిగారూ! మిమ్మల్ని చూస్తుంటే నాన్నగారు జ్ఞాపకం వచ్చి నా మనసు మరీ కెలికేసినట్లు అవుతోంది."

"అబ్బే, అదేవిఁటి బాబూ బొత్తిగా చిన్నపిల్లాడిలా!"

"లేదు. నేను చిన్న పిల్లాడిని అనుకునే వారింకెవరూ లేరు. చీరలూ నగలూ యిచ్చే మొగుణ్ణి మా ఆవిడకి నేనున్నాను. బిచకత్తులూ పిప్పరమెంతు బిల్లలూ తెచ్చే నాన్నని మా పిల్లలకి నేనున్నాను. నాకెవరున్నారు? మనమల్ని ఎత్తగల వయస్సున్న కొడుకయినా సరిగ్గా తింటాడో లేదో అని భోజనం దగ్గర విసనకర్రతో ప్రత్యక్షమయ్యే తల్లి నాకు ఏనాడో కరవయింది. కొండంత నీడ, ఆకాశమంత అండ మా నాన్న కూడా నాకు లేకుండా పోయాడు... ఇంక నాకెవరున్నారు?"

గోపాలం వెక్కి వెక్కి ఏడ్వనారంభించాడు. విడదీసినకొద్దీ దెబ్బలాట ఎక్కువైనట్టు, తవ్వినకొద్దీ గొయ్యి పెద్దదైనట్టు అనునయించిన కొద్దీ విచారం ఎక్కువౌతుంది. అందుకనే అనుభవం గల రవణమూర్తి గదిలోకి వెళ్లి పుస్తకాలన్నీ వెతికి 'హేమ్లెట్' పట్టుకొచ్చాడు. పుస్తకం అటూయిటూ తిప్పి ఒక పేజీ దగ్గర ఆగేడు. "ఇది నువ్వు చదివావుగా బాబూ! తండ్రిని కోల్పోయి సర్వస్వాన్నే కోల్పోయినట్టు బాధపడే హేమ్లెట్‌కి చెప్పినట్టు చెబుతూ షేక్స్పియరు మానవాళికి అందించిన మహత్తర వాక్యాలు చూడు..."

గోపాలం ఆశ్చర్యంగా ఆ వాక్యాలు చదివేడు. సద్గ్రంథాలకీ జీవితాలకీ అంత సామీప్యం ఉంటుందని అతనెప్పుడూ అనుకోలేదు.

ఆ వాక్యాల సారాంశం యిది– 'ఇందులో కొత్తదనం గాని విచారించవలసింది గాని ఏముందీ? నీ తండ్రి తన తండ్రినీ, ఆయన వాళ్ల తండ్రినీ... అలా ఎందరో వాళ్ల తండ్రుల్ని కోల్పోయారు. నువ్వీనాడు నీ తండ్రిని కోల్పోవడం అతి సహజం. ఇందులో వింతేమున్నది? చింతేమున్నది? ప్రకృతి సూత్రం అంతేనన్నది!' గోపాలం పుస్తకాన్ని ఆ పేజీ దగ్గర విరచి అలాగే టేబిలు మీద పెట్టేడు. ఆ మధ్య మొహం పెట్టి కళ్లు మూసుకున్నాడు.

గోపాలం యింకా ఇంటికి రాలేదు. రవణమూర్తి ఒక్కడూ గదిలో అటూయిటూ పచారు చేస్తున్నాడు. అతను ఆ ఇంట్లో చూసిన రామ్మూర్తి తాలూకు వస్తువులు– పొడుంకాయ, టైరుజోడు, రోల్డ్‌గోల్డ్ ఫ్రేం కళ్లజోడు, చిన్న వివేకానందుడి ఫోటో– ఇలాంటి వాటికన్నా అతని జ్ఞాపకాలు– ముఖ్యంగా నిర్లిప్తత, సంతృప్తి, హాస్యం మేళవించిన అతని చమత్కార సంభాషణలు రవణమూర్తిని కదిలించాయి.

'వెధవ పిల్లి, పాలన్నీ ఎలా పారబోసిందో!'

'బాగుంది. గిన్నెలోనే ఉండి వేడిగా ఉంటే అదెలా తాగగలదు మరీ? అన్ని పాలూ మనమే ఊనబడితే దాని కడుపు నిండేది ఎలా? అయినా నేడో రేపో ఈనేట్టుంది కూడాను.'

అదేవిఁటీ, దేవుడికి లేకుండా ఆ పువ్వులన్నీ ఊరూ వాడా పంచిపెట్టేస్తున్నారా, ఏం మనుషులమ్మా!'

'బాగుంది. మూడొంతుల మంది దేవుళ్లు పువ్వుల్లో పుట్టిన వాళ్లే... వాళ్లకి మళ్లీ అవే యిస్తే బాగుంటుందా మరీ?'

'రామం, మొన్న బస్సులో వస్తూంటే నీ పర్సు పోయిందిట పాపం?'

'బాగుంది. అందులో ఉన్నదెంతగనక? పాపం ఓ పూట ఓ కుటుంబానికయినా కడుపు నిండేనో లేదో... అయినా నాలాంటి అజాగ్రత్తపరుల్నందర్నీ ముందు జైల్లో పెడితే దేశంలో దొంగతనాలు తగ్గునేమో!'

'ఏవండీ చూశారా, నల్లెలా అంటబొడిచేసిందో... ఎంత దద్దురెక్కిపోయిందో!'

'బాగుంది. జడ్జీగారి కూతుర్ని నల్లి పిల్ల కుట్టటమే! అంత బొత్తిగా భయం భక్తీ లేకుండా పోయిందా? దొంగ రాస్కెల్, ఈమారు కనబడనీ కనుక్కుందాం!'

'పాపం, కోడలు ఇంటికి వచ్చేవరకైనా మీ ఆవిడ బతకలేకపోయింది...'

'బాగుంది... కోడలు ఇంటికి వచ్చేక సుఖంగా బతికిన అత్తగారు ఎవరు గనక? ఒకవేళ మాయావిడ సుఖంగా బతికితే ఆ కోడలు జీవించేది ఎన్నాళ్లు గనక?'

'ఇంటింటా తిరుగుతూ యిలా కబుర్లు చెబుతూ ఎన్నాళ్లని తిరగ్గలవు తాతయ్యా?'

"బాగుంది. పిలుపు వచ్చేవరకూ ఆగకేం చేస్తాం? ఇంకా మా అమ్మకి దయ కలిగినట్టు లేదు మరి!"

బాగుంది... జీవితం యింత బాగున్న వాళ్లకి మరణం కూడా మరింత బాగుండకేం చేస్తుంది? కలిగి ఉన్నా కళ్లు కలగని మనిషి– మంచం మీద ఉన్నా మంచి ముత్యంలా గడిపిన మనిషికి– పంకంలో ఉన్నా పద్మంలా వికసించిన మనిషికి– ఆఖరి కాలం కూడా అందంగా ఉండకేంజేస్తుంది? సూర్యాస్తమయంలో కూడా సుందరంగా ఉండడంలో వింత ఏముంది? అన్నీ సర్దుకుని సరిదిద్దుకుని రైలు ప్రయాణానికి వెళ్ళినంత ఉత్సాహంగా వెళ్ళిపోయాడు రామ్మూర్తి.

రవణమూర్తి పైతుండుతో కళ్లనీళ్లు తుడుచుకున్నాడు. క్రిందటేడు తను రామ్మూర్తిని చూడ్డానికి యీ ప్రాంతాలకి వచ్చినపుడు ఒకమారు ఏం జరిగిందనీ...

తియ్యని మాటలేకాక తియ్యని మాత్రలు కూడా యివ్వడం వాడికి అలవాటు. ఇంట్లోవాళ్ళకీ తెలిసిన వీధిలో వాళ్ళకీ ఎరిగిన ఊళ్ళో వాళ్ళకీ సాయం చెయ్యడంలో పెద్ద ఆశ్చర్యమేవీఁ లేదు. ఆ రోజు తనూ రామ్మూర్తీ ఇలా గుమ్మం దిగి వీధిలో అడుగు పెట్టేరో లేదో...'ఏం బాబు బత్తాయి పళ్ళు మంచివున్నాయి. ఏవైఁనా పడతాయా యేటి?' అంటూ పళ్ళమ్మి ఎదురొచ్చింది. దాని నెత్తిన ఉన్న పళ్ళ గంపకన్నా అది చంకనెత్తిన గయ్యాళిగంపే రామ్మూర్తిని ఎక్కువగా ఆకర్షించింది.

"ఈ గుంటని తీసుకెడితే యింక నువ్వు పళ్ళు అమ్ముకున్నట్టే. నీ కేక కన్న దాని ఏడుపే బాగా వినిపిస్తోందేఁవేఁ?"

"ఎందుకేటి బాబూ, నాల్రోలమట్టి బొట్టి మూసిన కన్నెరగదు. ముండ నన్నొగ్గదు, నోరు కట్టదూ... నానేటి సెయ్యను సొప్పండి?"

"చెబుతా... ముందా గేటు తలుపు వేసి లోపలికి రా."

రవణమూర్తి అడ్డుబడ్డాడు.

"ఒరే, మనం రైలుకి వెళ్దామనుకున్నాంగా... మధ్యని ఈ పేటపని ఏవిఁటీ?" రామ్మూర్తి మాట వినిపించుకుంటేగా... లోపలికి వెళ్ళి పొట్లాలు కట్టి తీసుకొచ్చాడు.

"చూడూ, ఈ మాత్రలు దీన్నేత మింగించు. ఈ ఎఱ్ఱ పొట్లం చీకటి పడ్డాకా, ఓ రాత్రివేళ ఈ తెల్ల పొట్లమూ... ఈ విధంగా మింగించు."

"గొప్పోళ్ళు... గొప్ప మనసు గలోళ్ళు. కొత్త కొత్త కోడళ్ళు కలిగి, గొప్ప గొప్ప లోగిళ్ళు కలిగి..."

"ఆఁ అలాగలాగేలే. ఈ రెండ్రోజులూ తిరుగుళ్ళు ఆపు. ఏణ్ణర్ధం దాటని వెర్రిముండని ఎండలో తెగ తిప్పి బరికిందని బజాయించకు. ఈ బియ్యమూ, ఈ పావలా డబ్బులూ పటికెళ్లి రేపూ ఎల్లుండీ కాలక్షేపం చెయ్యి. రెండ్రోజులపాటు ఇంటిపట్టున ఉంటేనే గాని మళ్ళీ నీ బుల్లి నీది కాదు, తెలిసిందా?"

"మా అమ్మే! నా బాబే... ఎంత సల్లని యేల ఎంత సల్లని తల్లి నిన్నీ బూ మాలచ్చికిచ్చిందో... బాబ్బాబు సెమించాల. ఎంచుబడి కాయలన్నీ అమ్మేసుకున్నాను. దిక్కుమాలిన ముండని నాకాడేం లేదు. ఈ కాయలుంచు బాబో..."

"అలాగే పిల్లదానికి తొనలు తీసి తినిపించు. నేనే తీసుకుందును గాని ఇంట్లో చెట్టే వుందిలే. అడ్డులే... అవతల నాకు పనుంది. పదరా రవణీ, దీనొక్కర్తితో కూచుంటే అయిపోతుందా యేవిఁటీ?"

అవును... విశ్వమానవ సౌహార్ద్రమూ విశాల దృక్పథమూ ఉన్నవాళ్ళకి ఒక్కరితో కూచుంటే అయిపోతుందా? ఒక్క 'పని'తో సరిపోతుందా? అందుకే ఆ వయస్సు అయీ అవగానే పదవీ విరమణ చేస్తే అందరికీ ఆశ్చర్యం కలిగింది.

"అదేవిఁటీ, మీరు విశ్రమిస్తామంటే మాత్రం మేం ఒప్పుకుంటామా ఏవిఁటీ? మీలాంటి సిన్సియర్ వర్కరూ, కేపబుల్ హేండూ మళ్ళీ మాకు దొరకద్దూ? ఏదో రూలు కోసం రిటైరు అవడానికింత వయసని ఏర్పరచారు గాని రెండు సార్లు రిటైరు అవడానికి సరిపోయిన వయసుతో ఎంతమంది ఉద్యోగాలు చెయ్యడంలేదు? అసలు ఓ చెంప నెరవడమే ఈ దేశంలో నాయకత్వానికి కావలసిన క్వాలిఫికేషను గదా..." అని చెప్పి చూశాడు పై యజమాని.

"అందుకని చచ్చేదాకా డబ్బు సంపాదించడమే పరమావధిగా పెట్టుకోమంటారా? భవిష్యత్తు మీద గంపెడాశతో ఉద్యోగం కోసం భర్తని పంపించి వీధిలో అతని కోసం ఎదురుచూసే పచ్చని పడుచు కడుపులో చిచ్చుపెట్టమంటారా? వద్దు బాబూ వద్దు. డబ్బు ఇచ్చే సుఖంకన్నా అది అరాయించుకోడంలో కలిగే అజీర్తే ఎక్కువ."

ఆఫీసర్లనీ ఆడిటర్లనీ మేపడాలూ పన్నుల ఎగవేతలూ ఎకౌంటు సర్దుబాట్లూ వీటితో కొట్టుకుపోతూ కంటి మీద కునుకు ఎరగని పాపిష్టి పనులతో రామ్మూర్తిలాంటి వారికెలా ఉంటుంది యింకా యింకా ముడి? పువ్వులతో మేలుకొని పిల్లలతో ఆడుకుని పక్షులతో పడుకునే ఆయనకి జీవితంలో అందనిదంటూ ఏముంటుంది? పొద్దుటే ఆయన లేవడం చూసుకుని సూర్యుడు ఉదయించేవాడేమో... ఆయన పనిమనిషికీ పాలవాడికీ జీతాలు యిచ్చే రోజున అది ఒకో తారీకని అందరూ గుర్తుపెట్టుకొనేవారేమో... ఆయన ఏదైనా జవాబు రాస్తుంటే అంతకు ముందు అరగంటై ఆయనకి ఆ ఎడ్రసు నుంచి ఉత్తరం వచ్చి ఉండాలని తెలుసుకునేవారేమో...

మొగాళ్ళయితే జబ్బలనూ ఆడాళ్ళయితే చీరలనూ ప్రతిక్షణం చూసుకుని మురిసిపోతూ ఉంటారు. అసలు అద్దాల ముందు అతుక్కుపోడానికే ఎక్కడలేని టైమూ చాలదు. ఇంకా ఏమైనా టైమ్ మిగిలితే తనకన్న అన్నివిధాలా తక్కువ వాళ్ళని చూసి తమ గొప్పలను చెప్పుకుంటూ ఉంటారు. 'ఏవంటావు, నేను చెప్పింది సరైనదవునా కాదా?' అని అడుగుతూ వుంటారు. 'మీరు సెలవియ్యడం, మరోలా జరగడమూనా?' అనిపించుకుంటూ వుంటారు. వారానికి మూడు సార్లు తలంటుకొనే అత్తగారికయినా, 'అయ్యో, ఇంత శ్రద్ధ లేకపోతే ఎలాగమ్మా మీకూ? నెలయిందిగదా తలంటుకుని... పదండి, యీ పాటికి యింత నూనిచుక్క పెడతాను.' అనే కోడలు కావాలి. రెండు వారాలకి గాని ఒక జత బట్ట మార్చని ఆఫీసరు కయినా, 'అదేవిఁటో, మీ దగ్గరకి వస్తే యిదీ అని వర్ణించడానికి వీల్లేని పరిమళమూ నిర్మలత్వమూ వెల్లివిరుస్తాయి సుమండీ, చెప్పకేం...' అనే అసిస్టెంటు కావాలి. ఊళ్ళో అమ్మిన గైడ్సూ ఎవరో చెప్పిన నోట్సూ దగ్గిర పెట్టుకోందే పాఠం చెప్పలేని టీచరుకయినా 'అరిటిపండు ఒలిచి చేతులో పెట్టడం అనడం వినడమేగాని అనుభవించలేదు. ఇదే కాబోలు.' అనే శిష్యుడు కావాలి.

ఎంతసేపూ తన వర్ణనా, తన ఓర్పూ. ఇంతకు మించి ఆలోచించడానికి టైమేది? ఇంకా ఏమైనా మిగిలితే సంసార తాపత్రయంలో మునిగి తేలడానికి ఒక్కొక్కరికీ రెండేసి జన్మలు చాలవు. అవతల వాళ్ల గురించి తన ఆలోచన ఎప్పుడూ ఉండదు. ఒకవేళ ఉంటే ఆ పద్ధతే వేరు.

'ఏదో పనున్నట్టు మా గోడెక్కి ఊఁ అరవకపోతే ఒసే కాకీ, నీ పాండిత్యం ఎదురింటి రవణమ్మగారి దగ్గర వెలగబెట్టకూడదుటే?' అనుకోనివాళ్ళూ, 'పక్కింటి మోహనరావుగారి యింట్లోనే ఒక కట్టకి కట్ట ఉత్తరాలు దిగెయ్యకపోతే, నీకొచ్చిన యేళ్ళకి పక్షపాతపు బుద్ధి కాకపోతే, మా యింట్లో కూడా ఓ శుభరేఖ విసిరితే నీ నిక్షేపం తరిగిపోతుందా ఏమిటయ్యా పోస్టుమేనూ?' అనుకోని వాళ్ళూ అరుదు. అందుకే ఆశ్రయింపులకే జీవితం అంకితం చేసి దేశంలో చరిత్రలో పెద్దపెద్ద స్థానాలు కల్పించుకునే వాళ్ళ రొదలో సరళ జీవనులైన సామాన్యుల కథ వినిపించడమూ వికసించడమూ అరుదే. 'ఏవిఁటీ యీ ఆలోచనలు తాడూ బొంగ

రం లేకుండా?' అనుకున్నాడు రవణమూర్తి. వెనక్కి తిరిగి చూశాడు. ఎంతసేపయిందో గాని గోపాలం వచ్చి కూచున్నాడు.

"ఏవఁయినా అదృష్టవంతుడవయ్యా గోపాలం నువ్వు. మీ నాన్న దేవుడు గాని మనిషి కాదు బాబూ. మీ నాన్న చివరికాలమంతా అందరికంటే ఎక్కువగా నీ దగ్గరే గడిపేడు. ఇంతటి సత్సాంప్రదాయం ఊరికే పోదు బాబూ."

"నేనూ అలాగే అనుకున్నాను కానీ ఆలస్యంగా పోల్చుకున్నాను. నేను అన్నివిధాలా అన్యాయమైపోయాను."

రవణమూర్తి ఆశ్చర్యంగా గోపాలం వైపు చూశాడు.

"అవును. మీ ముందు నాకు దాపరికం లేదు. మనసు విప్పి చెప్పుకోడానికి కూడా మీకంటే నాకింకెవరూ లేరు. ఉన్న ఊరినీ కన్నవారినీ ఒదిలిపెట్టలేక స్కూలు ఫైనలు ప్యాసవగానే ట్రెయినింగు అయిపోయి ఈ ఊళ్ళోనే హైస్కూల్లో టీచరుగా స్థిరపడిపోయానని మీకు తెలుసు. నా సర్వీసంత వయస్సులేని మా పెద్ద కుర్రాడు ఎల్.సి.యీ ప్యాసై నూటయాభై తెస్తున్నాడు గాని నా జీతం నూరు దాటలేదు. అడిగిన వాడికి లేదనని మా నాన్న వచ్చే జీతంతో ఏదో పెద్ద ఆస్తి మిగులుస్తాడని నాకెప్పుడూ ఆశ లేదు. ఇంత డబ్బు నిలవ చేద్దామన్న ఆలోచన మీద ఆయనకి ధ్యాస ఉన్నట్టు నాకెప్పుడూ తోచలేదు. ఆయన స్నేహితుడొకడు చేయించిన యిరవై వేల లైఫ్ పోలసీ మీద మాత్రం అందరితోపాటు నా కళ్ళూ ఉండేవి. అది ఆయన మొదట్లో ఎవరికీ ఎసైన్ చెయ్యలేదు. ఇంటి పట్టున ఉన్న వాణ్ణి గనక, ఉన్నవాళ్ళలో పిల్లలు ఎక్కువా సంపాదన తక్కువా అన్నదాంట్లో ఫస్టు మార్కు నాది గనక, కనీసం అందులో పదివేలయినా నాకు ముట్టచెబుతారని ఆశించాను. కాని, జరిగిందేవిఁటో మీకు తెలుసుగా బాబాయ్‌గారూ?"

"తెలుసు. వాడు దాన్ని సంస్కృత పాఠశాలకు రాసిచ్చాడటగా?"

"మీకిది సబబుగానే తోచిందా?"

"... సరేలే, చెప్పు చెప్పు."

"ఇంకేం చెప్పేది? చెట్టంత నాన్నతో పాటు కొండంత ఆశ కూడా నేలకూలిపోయింది. మా నాన్న నాకేమిచ్చారో మీకు తెలుసునా? చెప్పు దెబ్బలు!"

"చెప్పు దెబ్బలా?"

"అవును. నాలాంటి నిర్భాగ్యుడికి అంతకన్న లభించేవి ఏము న్నాయి? అప్పుడందరూ ఇంటికి వచ్చినప్పుడు ఎంతో దగ్గిర వాళ్లు కూడా ఎంతలేసి మాటలాడేరో మీరు ఊహించలేరు. ఆ రోజున ఎంచేతో నాకు జ్ఞాపకం లేదు, అదీ పిల్లలూ ఇంట్లో లేరు... అవాళ కొంచెం తలనొప్పిగా వుంది. మామూలు టైమ్ కన్నా ముందుగానే నేను ఇంటికొచ్చేశాను. నేను రావడం వాళ్లు చూసినట్టు లేరు. ఎవరో అంటున్నారు–

'అలాంటి మహాత్ముడికి అన్నంపెట్టే అదృష్టం యింత మంది బలగంలో ఈ కోడలికే దక్కింది. ఇంతకీ ప్రాప్తం!'

'ఆఁ, ముప్పై రూపాయలు పారేస్తే వంట మనిషి దొరక్క పోయిందా ఏవిఁటి గాని... అయినా నాకు తెలీక అడుగుతానూ, నెలకి మూడొందలు పెన్షను తెచ్చి యిల్లు నింపే మావఁగారు ఎవర్తికి చేదేఁ?' అని జవాబు చెప్పింది మా పెద్దొదినగారు. 'అయినా వెంటనే కాచుకుని పెద్ద డాక్టరు చేత వైద్యం చేయిస్తే నాన్న దక్కునమ్మా! ఆయన దగ్గర తినడమంటే అందరూ సిద్ధంగాని, పెట్టడమంటే అందరికీ కష్టం కదుటమ్మా!' అని రాగాలు పెట్టింది మా చెల్లెలు.

'ఎంత దానం చేసే మనిషయినా ఇంట గెలవక రచ్చ గెలిచేంత అవివేకి కాదు మా నాన్న. దగ్గిరుండి ఏళ్ల తరబడి తిన్నది చాలక ఈ గోపాలం గాడు ఏం ప్రాణం విసిగించాడో, ఆయనకి ఒళ్లు మండి అలా రాసిపారేశారు. మొత్తమ్మీద ఎవరికీ ఏం లేకుండా చేస్తేగాని వాడి కళ్లు చల్లబడ్డాయి కాదు.' అన్నాడు. మా చిన్న తమ్ముడు!

మా దొడ్డమ్మ అందుకుంది. 'అది కాదు గాని నా మాట కాస్త వినండి. మీరందరూ మహా పట్నాల్లో వందలకి వందలు తెచ్చుకుని మహా సుఖపడుతున్నారనే అక్కసు కొద్దీ అదే యింత పని చేయించి వుంటుంది. ఉన్నన్నాళ్లూ ఆ మహానుభావుడికి ఓ పూట పెట్టీ పెట్టకా ఆ జాణ పుట్టింటికీపాటికి ఎంత చేరేసుంటుందో! దానికి లెక్కా పద్దూ అంటూ ఉన్నాయా యేమి?'

"విన్నారా బాబాయి గారూ, నాకు మిగిలిందేవిఁటో... ఇందులో ఇంకోరు అసూయపడ్డానికి కూడా ఉందా? మానాన్న నాకేమిచ్చారు?"

రవణమూర్తి చిరునవ్వుతో గోపాలంవైపు చూశాడు. ఆ కళ్ళలో కాంతులు చూసి అతడు ఆశ్చర్యపోయాడు.

"ఇంతకన్న నీకు మీ నాన్న యింకేమివ్వాలి గోపాలం? ఎంతో పూర్వ పుణ్యం చేసుకున్న వాళ్ళకి గాని యిలాంటి ఆస్తి లభించదు. ఎవరో ఎందుకు, నీ సంపద చూసి నేనే అసూయ పడుతున్నాను!"

"అదేవిఁటి? నాతో మీరు హాస్యమాడుతున్నారా?"

"లేదు. నీ ముందున్న చీకటిని తొలగించడానికే ప్రయత్నం చేస్తున్నాను. గట్టునే చూస్తే గంగలో నీళ్ళయినా కలకబారినట్టే కనిపిస్తాయి. పైపైన కొలిచి నిర్ధారణ చెయ్యడం న్యాయమా గోపాలం? మావాళ్ళంతా డబ్బుతోటే మనుషుల మంచిచెడ్డలు కొలిచే మర మనుషులయిపోయారు. అదే జీవనం అనుకున్నవాళ్ళు అదే లేకపోతే అసలు స్వరూపం బయటపడి– బయటపడ్డ చేపల్లా బాధ పడిపోతారు. అందుకనే వాళ్ళు అలా విమర్శించడం చాలా సహజంగా ఉంది. కానీ డబ్బు సంపాదించినా దానివల్ల చెడిపోనివాడు కుటుంబం మొత్తంమ్మీద మీ నాన్న ఒక్కడే. ఆయన నీడలో మీ అన్నదమ్ములందరి కన్నా ఎక్కువకాలం నువ్వు గడిపేవు. నీ నుంచి మాత్రం యిలాంటి మాటలు నేను ఎక్స్‌పెక్టు చేయలేదు."

"అదేవిఁటి..."

"అడ్డురాకు. నన్నలా చెప్పుకుపోనీ. నిన్న పొద్దుట కదూ నేను మీ ఇంటికి వచ్చాను... వస్తూనే నేను చూసిందేమిటో తెలుసా! నీ పిల్లలు అప్పటికే స్నానాలు కూడా చేసి చక్కగా తలలు దువ్వుకుని గడగడ చదువుకుంటున్నారు. మీ ఆవిడ కుంపటి దగ్గర కూచుని ఎడం చేత్తో ముక్కలు వేయిస్తూ కుడి చేత్తో ఒళ్ళో పెట్టుకున్న మడిచిన పేపర్ని అటూ యిటూ త్రిప్పుతూ చదువుకుంటోంది. నువ్వు గదిలో కూచుని కాంపోజిషను పుస్తకాలో ఏవో దిద్దుకుంటున్నావు. నేను వాచీ చూశాను. ఆరయింది! అవును... ఇందులో ఆశ్చర్యపోడానికేముంది? ఇది మన రామ్మూర్తి ఇల్లు మరీ, ఇంకోలా ఎలా ఉంటుందీ? అనుకున్నాను.

గోపాలం, సాధారణంగా కాలేజీలు పదింటికి తెరుస్తారని నీకు తెలుసుగా? అందరూ కాదుగాని చాలా మంది దినచర్య చెబుతా విను. ఏ తొమ్మిదిన్నరకో లేస్తారు. వెంటనే శుభ్రమైన యిస్త్రీ జత ఒకటి తొడిగేస్తారు. ఎడంచేత్తో పుస్తకాలూ కుడిచేత్తో పళ్లు దోము పుల్లా పట్టుకుని కాలేజీకి వచ్చేస్తారు. ఏ కాలేజీకయినా అతి దగ్గరలో ఒక కాఫీ హోటలూ మంగలిషాపూ తప్పవు. కావలిస్తే చూడు. ఏ కొళాయి దగ్గరో దంతధావనం అయిందనిపించి మంగలి షాపులో మేకప్ అవుతారు. హోటల్లో 'లోడ్' వేసుకుని యివతల పడేసరికి ఫస్టు బెల్ ఎలాగా అవుతుంది.

ఇదెందుకు చెబుతున్నానంటే దినదిన పతనమై కృత్రిమమై పోతున్న సాంఘిక వ్యవస్థను గమనించిన నా కళ్ళకి మీ యిల్లు చల్లని పందిరిలా కనిపించింది బాబూ." రవణమూర్తి ఒక్క నిముషం ఆగి మళ్ళీ మొదలెట్టాడు.

"మధ్యాహ్నం ఓమారు పడుకుని లేచేసరికల్లా మరో మనోహర దృశ్యం నాకంటపడింది. మీ అమ్మాయి, పెద్దది కాబోలు, బిందెతో నీళ్ళు తీసుకొస్తోంది. వెనకాల అబ్బాయి రాగిచెంబుతో నీళ్ళు తెస్తున్నాడు. నన్ను పులకింపచేసింది ఇవేవీ కావు. వీళ్ళ వెనుక మీ చంటిది ఎఱ్ఱటి లక్క పిడత నిండా నీళ్ళుపోసి తలమీద పెట్టుకుని రెండు చేతులూ పైకెత్తి అతి పొందికగా, ఒక్క చుక్క నీళ్లు పడిపోకుండా తీసుకొస్తోంది.

'ఇదెక్కడ్నించేవ్ గొల్లభామా!' అని నేను పలకరిస్తే ఆ ఆరిందా అంటూందీ... 'బాంది... ఎవలింట్లో నీల్లు వాల్లు తెచ్చుకోలూ?'

మీ పెద్దమ్మాయి చెప్పింది, అవాళ మీ ఇంట్లో దాసీది రాలేదుట. దాసీదంటే జ్ఞాపకమొచ్చింది. పరాధీనతలో పతాక నందుకున్న మా కుటుంబం మాటే చెప్పాలి. మా ఇంట్లో దాసీదీ మొక్కలకు నీళ్లు పోసేదీ మంచినీళ్ళు పోసేదీ పక్కలు ఎత్తేదీ బజారు కెళ్ళేదీ– ఇన్నిటికీ ఇంత మంది నౌకర్లూ వున్నారు. నీతో చెప్పకేం, మా ఇంట్లో ప్రతి ఒక్కరికీ కనుక్కోడానికి ఒకరూ, పొగడ్డానికి ఒకరూ కనీసం యిద్దరేసి మనుషులు కావాలి. ఏ ఒక్క మనిషి లేకపోయినా అయిదు నిముషాలు జరగదు. ఇంత మంది నౌకర్లలో ప్రతిరోజూ ఎవరో ఒకరు మానెయ్యకా మానరు. ఇక వేగుతున్న పేలాల్లా మా ఇంట్లో ప్రతి ఒకరూ ఎగిరెగిరి పడతారు. చూసి తీరవలసిందే! బాబూ, డబ్బువల్ల మేం పొందుతున్న సుఖం యిదీ. నెలకి నూటయాభై సంపాదించిన నాడూ మేం అందులో ఇమడ లేకపోయాం. ఇప్పుడు పదిహేను వందలు తెస్తున్నా యిమడలేక చెప్పలేని బాధ పడిపోతున్నాం...

మీ నాన్న క్రమశిక్షణలో సంతృప్తితో, స్వయంసహాయంతో సంతోషంగా బతకడం నేర్చుకున్న మీ కుటుంబానికి ఏం తక్కువయ్యా? ఇప్పుడు చెప్పు గోపాలం, మీ నాన్న నీకేం ఇవ్వ లేదుటయ్యా? చూడు గోపాలం, మీరందరూ పుట్టక పూర్వం సుమారు ఏభై ఏళ్ళ క్రిందట... వెన్నెల రాత్రిలో ఏటి ఒడ్డున యిసకలో నేనూ రామ్మూర్తీ ఒకరినొకరు అలసిపోయేదాకా తరుముకొనే మధుర స్మృతులు నాకు మరొక చోట జ్ఞాపకం రావు సుమీ. ఇంతటి చల్లని వాతావరణం యిది. క్రమబద్ధమైన మీ జీవితంలో నీ భార్య కూడా భాగస్వామి కాగలిగిందంటే నీ అదృష్టాన్ని అభినందించకుండా ఉండలేకపోతున్నాను. నా మనసుకెప్పుడైనా కష్టం కలిగితే విశ్రాంతి కోసం మీ యింటికే వచ్చి తలుపు తడతాను. అవును, రామ్మూర్తి యిల్లు యిది! నిష్కామమైన వాడి జీవితంలో శతాంశం యిక్కడ ప్రతిఫలించినా యింతకన్న విలువైన ఆస్తి ఉంటుందా? గోపాలం, తలెత్తి నా కళ్లల్లోకి చూస్తూ చెప్పు– మీ నాన్న నీకేం యివ్వలేదా?"

గోపాలం భక్తి కృతజ్ఞతలతో కన్నీళ్లతో నిండిన కళ్లతో ఆయన వైపు చూశాడు. అంతకంటే బాగా ఎత్తున ఉన్న తండ్రి ఫోటో వైపు చూశాడు. హైస్కూలు మేస్టరీ చేసినా అందరూ మనుషులే... అది గుర్తించడం కన్న ఆనందాన్ని అందించేది ఏమున్నది? (యువ మాస పత్రిక నుంచి)

## దశ రాత్రులు

"సంవత్సరం లో రాత్రులెన్ని ఉంటాయిరా?" అని సుబ్బాయిని అడిగింది టీచర్. "పది వుంటాయి టీచర్" జవాబు చెప్పాడు సుబ్బాయి. "ఎలా ?" ఆశ్చర్యపోయిన టీచర్, "తొమ్మిది నవరాత్రులు , ఒక శివరాత్రి " అన్న సమాధానం విని అవాక్కయింది.




... YOUR JEWELER FOR EXQUISITE DESIGNS ...
... HALLMARK JEWELLERY ...
... BEST IN QUALITY AND PRICES ...
... EXCELLENT CUSTOMER SERVICE ...
... WE BUY AND EXCHANGE OLD GOLD ...
... WE BUY AND SELL 24K GOLD AND SILVER BARS / COINS ...
Swarna Jewels
Quality, our Tradition
2101 STREET ROAD BENSALEM PA 19020
WWW.SWARNAJEWELS.NET
PH: (215)-633-0708
TIMINGS:
11:30 AM – 7:30 PM
TUESDAY CLOSED
For more details, contact store.

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Satya Nemana**
**79 Oak Creek Rd,**
**East Windsor, NJ 08520**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

*****************************************************************************************

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

*Board Certified in Pediatrics*
*Experienced and individualized care*

Daytime, evening, or weekend appointments available

*On call 24 hours a day, 7 days week for emergencies*
*Free pre-natal consultation*
*Most insurance plans accepted*

Attending pediatrician at:

*Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center*
*JFK Medical Center ▪ Somerset Medical Center*

▪ *Two convenient locations* ▪

*676 Route 202-206 North, Building 2*
*Bridgewater, New Jersey*
*(908) 927-1155*

*1667 Oak Tree Road*
*Edison, New Jersey*
*(908) 927-1155*